RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తులసి గోల్డ్ లోన్
ఫ్రాంచైజీ ఇవ్వబడును.
మీ సొంత బిజినెస్ కు అద్భుత అవకాశం
9247758597, 9666688146

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:132 FRIDAY ,OCTOBER 23 ,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :132 శుక్రవారం, అక్టోబర్ 23, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

ఏఐ ఏజెంట్లతో ముంచుకొస్తున్న సైబర్ దాడులు



భారత బ్యాంకింగ్ రంగానికి సవాలు..?

కృత్రిమ మేధస్సు వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత కాలంలో సాంకేతికత నాణేనికి ఉన్న మరో వైపు వెలుగులోకి వస్తోంది..

తెలంగాణ పత్రిక :ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం హ్యాకర్ల చేతిలో విధ్వంసకర ఆయుధంగా మారుతుండటంతో భారతీయ ఆర్థిక వ్యవస్థ ముఖ్యంగా బ్యాంకింగ్ రంగం కొత్త రకాల సవాళ్లను ఎదుర్కొంటోంది. సాంప్రదాయ **మిగతా2లో**

తెలంగాణపై బీజేపీ ప్రత్యేక దృష్టి
డిసెంబర్‌లో ప్రధాని మోదీ పర్యటన..?

వరంగల్ కేంద్రంగా రైల్వే మ్యాన్ ఫ్యాక్టరింగ్ సెంటర్ జాతికి అంకితం



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో ప్రధాని మోదీ పర్యటన డిసెంబర్ నెలలో ఉంటుందని రాష్ట్ర బీజేపీ స్పష్టం చేసింది. వరంగల్ లో రైల్వే మ్యాన్ ఫ్యాక్చరింగ్ సెంటర్, కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్క్ ను జాతికి అంకితం చేయనున్నట్లు సమాచారం. ఇదే క్రమంలో నవంబర్ లో కేంద్ర హోంమంత్రి అమిత్ **మిగతా2లో**

సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన



అభివృద్ధి పనులపై ఏరియల్ సర్వే..

కొడంగల్ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనుల పరిశీలన

కొడంగల్, అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)::

ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి గురువారం తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో పర్యటించారు. దసరా పండుగ సందర్భంగా కొడంగల్‌కు వచ్చిన సీఎం హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్‌తో పాటు నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించి పరిశీలించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని దసరా శుభాకాంక్షలు తెలిపారు. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లోని **మిగతా2లో**



అలయ్ బలయ్ అంటేనే మనిషికి మనిషికి మధ్య ఏకత్వం

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఘనంగా దసరా సమ్మేళనం

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: అలయ్ బలయ్ సమ్మేళనం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఘనంగా జరిగింది. వివిధ పార్టీల నేతలు, పలు రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానం వేదికగా అలయ్ బలయ్ దసరా సమ్మేళనం అట్టహాసంగా జరిగింది. భారతీయ సాంస్కృతిక ఔన్నత్య పునరుద్ధరణ యజ్ఞంలో భాగంగా రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల మధ్య ఏకాత్మతాభావం నెలకొల్పే లక్ష్యంతో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ నిర్వహించారు. నషా ముక్త్ భారత్ లక్ష్యంతో నిర్వహించిన ఆలయ్ బలయ్ సమ్మేళనానికి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం **మిగతా2లో**



డిండికి నీటి తరలింపు ఆపండి

-డిండి ప్రాజెక్టుకు పాలమూరు నుంచి నీటి తరలింపును ఆపాలని విజ్ఞప్తి
-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమావేశమైన మహబూబ్‌నగర్ నేతలు
-ప్రస్తుత విధానంతో పాలమూరు ఆయకట్టుకు నష్టం తప్పదని ఆందోళన
-ప్రత్యామ్నాయ మార్గంలో డిండికి నీరు సరఫరా చేయాలని సూచన
-అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ

తెలంగాణ పత్రిక :డిండి ప్రాజెక్టుకు పాలమూరు ప్రాంతం నుంచి నీటిని తరలించే ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర నీటిపారుదల శాఖ **12లో**

ప్రభుత్వంపై వ్యతిరేకతే మన బలం



ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా గులాబీ బాట

తెలంగాణ పత్రిక ప్రతినిధి:కాంగ్రెస్ సర్కారుపై రాజకీయంగా ఒత్తిడి పెంచేలా బీఆర్ఎస్ నేతలు సరికొత్త వ్యూహాలకు పదును పెడుతున్నారు..!. కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీరు ఎత్తిపోసే అంశాన్ని ప్రధాన అస్త్రంగా మలచుకుని ముందుకు వెళ్తున్నారు. ఇందులో భాగంగా పార్టీకి చెందిన ప్రధాన ప్రజాప్రతినిధులు మేడిగడ్డను సందర్శించేందుకు సన్నద్ధమవుతున్నారు. అక్కడ దిగువకు వెళ్తున్న గోదావరి జలాలను పరిశీలించి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నది ప్రధాన ప్రతిపక్షం ఆలోచన. **మిగతా2లో**



కార్మికలోకానికి కొండంత అండ..

కె.టి.ఆర్ నవనాయకత్వానికి జయనీరాజనాలు.!
సింగరేణిని కాపాడే ఏకైక ధీరుడు కేటీఆర్.. బొగ్గు గని శ్రామికుల భవిష్యత్తుకు గులాబీ నాయకత్వమే బలమైన శ్రీరామరక్ష

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :తెలంగాణ ప్రాణనాడి, నల్లబంగారు నిధి సింగరేణిని కాపాడుకోవడంలోనూ.. లక్షలాది మంది శ్రామిక సోదరుల హక్కుల పరిరక్షణలోనూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తన అసమాన నాయకత్వ పటిమను చాటుకున్నారు. కార్మికుల సంక్షేమమే పరమావధిగా, సంస్థ **2లో**

గడ్డం పెంచితే కేటీఆర్ సీఎం అయిపోతాడా?

2028లో తెలంగాణలో కాషాయ సునామీ ఖాయమన్న ఎంపీ అర్వింద్
గడ్డం పెంచితే కేటీఆర్ ముఖ్యమంత్రి కాలేరంటూ వ్యంగ్యాస్త్రాలు
కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రహస్య పొత్తు చర్చలు జరుగుతున్నాయని ఆరోపణ



నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

వరంగల్ కోట అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్

వరంగల్ కోట అభివృద్ధికి ప్రభుత్వ పరిపాలన అనుమతులు
మొత్తం రూ. 382 కోట్ల విలువైన పనులకు గ్రీన్ సిగ్నల్
వేయి స్తంభాల గుడి, బస్ టెర్మినల్ వంటి పనులకు ఆమోదం
ప్రపంచ బ్యాంకు నిధులతో 'కుడా' ఆధ్వర్యంలో పనుల నిర్వహణ
చారిత్రక ప్రదేశాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

తెలంగాణ పత్రిక :
కాకతీయ వైభవానికి ప్రతీకగా నిలిచిన వరంగల్ కోట అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఖిల్లా వరంగల్‌తో పాటు హనుమకొండ నగరంలోని కీలక ప్రాంతాల్లో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనుల కోసం మొత్తం రూ. 382 కోట్ల కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో ఖిల్లా వరంగల్ పునరుద్ధరణ, సెంట్రల్ ప్లాజా నిర్మాణం, బస్ టెర్మినల్, వేయి స్తంభాల ఆలయం పరిసరాల అభివృద్ధి, మ్యూజికల్ గార్డెన్ వంటి కీలక ప్రాజెక్టులను చేపట్టనున్నారు. ఈ పనులన్నింటినీ కాకతీయ **మిగతా2లో**

సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

: ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి గురువారం తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో పర్యటించారు. దసరా పండుగ సందర్భంగా కొడంగల్‌కు వచ్చిన సీఎం హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్‌తో పాటు నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించి పరిశీలించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని దసరా శుభాకాంక్షలు తెలిపారు.

వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనుల పరిశీలన

వికారాబాద్ జిల్లా కొడంగల్‌లోని ప్రసిద్ధ శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనులను ముఖ్యమంత్రి పరిశీలించారు. పేదల తిరుపతిగా పేరొందిన ఈ ఆలయాన్ని అత్యంత వైభవంగా తీర్చిదిద్దేందుకు పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా పనుల పురోగతిని పరిశీలించిన సీఎం, ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు.

అంతకుముందు ముఖ్యమంత్రి బాలాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి, నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.

అభివృద్ధి పనులపై ఏరియల్ సర్వే

కొడంగల్ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్‌తో పాటు ఇతర అభివృద్ధి పనులను హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించి పరిశీలించారు. నియోజకవర్గంలో జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం కొడంగల్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమ్మేళనం

దసరా పండుగను పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సొంత నియోజకవర్గానికి వచ్చిన ముఖ్యమంత్రి పార్టీ శ్రేణులతో ఆత్మీయంగా సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో బొంరాస్‌పేట్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా పాల్గొని ముఖ్యమంత్రికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల పరిశీలన, ప్రసిద్ధ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనుల సమీక్ష, పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం సీఎం పర్యటనలో ప్రధాన అంశాలుగా నిలిచాయి..

అలయ్ బలయ్ అంటేనే మనిషికి మనిషికి మధ్య ఏకత్వం

భారతీయ సాంస్కృతిక ఔన్నత్య పునరుద్ధరణ యజ్ఞంలో భాగంగా రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల మధ్య ఏకాత్మతాభావం నెలకొల్పే లక్ష్యంతో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ నిర్వహించారు. నషా ముక్త్ భారత్ లక్ష్యంతో నిర్వహించిన ఆలయ్ బలయ్ సమ్మేళనానికి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, చాడ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు వీహెచ్, కె.కేశవరావు, జానారెడ్డితో పాటు బీజేపీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు హాజరయ్యారు. బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మీ ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఉదయం 11 గంటలకు శమీ పూజతో అలయ్ బలయ్ ప్రారంభం కాగా అంతకు ముందు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలైన ఆత్మీయుల అలయ్ బలయ్ ఆలింగనాలు, షడ్రుచుల సమ్మేళనం, ఒగ్గుడోలు తాళాల మోత, జొన్నకర్రల జోరు, జమిడిక వాద్యాల హోరు, ఆడబిడ్డల కోలాటాలు, బతుకమ్మ, బోనాలు, గొబ్బెమ్మలు, గౌరమ్మలు, భజన కీర్తనలు, ధమరుక నాదాలు, డప్పు విన్యాసాలు, చిందు యక్షగానాలు, ఒగ్గు కథలు, సన్నాయి వాద్యాలు ఆలయ్ బలయ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మనిషికి మనిషికి మధ్య ఏకత్వాన్ని ఏర్పరిచేదే అలయ్ బలయ్ అని వెంకయ్యనాయుడు తెలిపారు. మన పూర్వీకులు అందించిన సంప్రదాయాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ ఆలోచనకు అనుగుణంగా వికసిత్ భారత్ మనందరి లక్ష్యం కావాలన్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ అనేది కులమతాలకు రాజకీయాలకు ప్రాంతాలకు అతీతమైన వేదికన్నారు. ఆలయ్ బలయ్‌లో తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలు, వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. "కుల, మత, ప్రాంతాలకు అతీతంగా జరుపుకునేదే అలయ్ బలయ్. రాష్ట్రాన్ని, దేశాన్ని వికసితం వైపు తీసుకెళ్లాలి. ఆకలి, దప్పికలు లేని దేశంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలి. మనిషికి మనిషికి మధ్య ఏకత్వాన్ని ఏర్పరిచేదే అలయ్ బలయ్. 2005 నుంచి బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ నిర్వహిస్తున్నారు. వివిధ మనస్తత్వాలు కలిగిన వ్యక్తులు రాజకీయాలు పక్కన పెట్టి మానవత్వాన్ని పెంపొందించేందుకే అలయ్ బలయ్ దోహదపడుతుంది. మన పూర్వీకులు అందించిన సంప్రదాయాన్ని కాపాడుకోవాలి" - వెంకయ్య నాయుడు, మాజీ ఉప రాష్ట్రపతి దసరా వచ్చిందంటే మనకు గుర్తుకు వచ్చేది అలయ్ బలయ్ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సెక్యులర్ దేశంలో ఏ మతాన్ని, ఏ పండగను తక్కువ చేసి చూడకూడదని హితవు పలికారు. పంజాబ్ ప్రజల తరపున, తన తరుపున దత్తాత్రేయకు అభినందనలు తెలుపుతున్నట్లు పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా తెలిపారు. 2005 నుంచి అలయ్ బలయ్?ను విజయవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. కుల, మత ప్రాంతాలకు అతీతంగా ఈ కార్యక్రమం నిర్వహించడం మామూలు విషయం కాదన్నారు. 'నషా ముక్తి భారత్' అనేది మన ముందున్న లక్ష్యమన్నారు. పంజాబ్?లో అది తన బాధ్యత అని చెప్పారు. తెలంగాణలో బతుకమ్మ, బోనాలు ఎంతో విశిష్టమైన పండగలని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించుకుంటూ జరుపుకునే పండగలని కొనియాడారు. విజయదశమి మరుసటి రోజు అలయ్ బలయ్ నిర్వహించి వివిధ మనస్తత్వాలు ఉన్న మనుషులను ఏకతాటిపైకి తేవడం మామూలు విషయం కాదన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఐక్యంగా అలయ్ బలయ్ జరుపుకుంటున్నామని మాజీమంత్రి జానారెడ్డి తెలిపారు. అలయ్ బలయ్ నిర్వహిస్తున్న బండారు దత్తాత్రేయకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయ వేదిక కాదు.. సిద్ధాంతాల వేదిక కాదు.. మానవత్వాన్ని పెంచే వేదిక అలయ్ బలయ్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. అందరం కలిసి ఉంటేనే దేశం ముందుకు వెళ్తుందన్నారు. చెడు పైన మంచి సాధించడం అనే ఉద్దేశ్యంతో దత్తాత్రేయ అలయ్ బలయ్ నిర్వహిస్తున్నారన్నారు. "ప్రధాని మోదీ ఆలోచనకు అనుగుణంగా వికసిత్ భారత్ మనందరి లక్ష్యం కావాలి. నషా ముక్త్ భారత్, వికసిత్ భారత్ మనందరి లక్ష్యం. అలయ్ బలయ్ అనేది కులమతాలకు రాజకీయాలకు ప్రాంతాలకు అతీతమైన వేదిక" - బండారు దత్తాత్రేయ, మాజీ గవర్నర్ తెలంగాణ అంటే సుక్క ముక్క కాదని, ఆత్మ గౌరవం, అన్యాయం ఎదుర్కోవడమని అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్ పర్సన్ బండారు విజయలక్ష్మీ తెలిపారు. తెలంగాణ డప్పులలో విన్యాసం, వంటకాలలో ఉన్న రుచి ఎక్కడా కనిపించదన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మీ అందరి సహకారంతో అలయ్ బలయ్ విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు.

నోరూరించిన తెలంగాణ రుచులు

సద్ధ అప్పలు, జొన్న రొట్టెలు, మక్కగారెలు, మలీదముద్దలు, యాటవేపుడు, కోడిపులుసు, పొట్టురొయ్యలు, సర్పపిండి, ఎండుచేపలు, డబల్ రోటి, బోటి, దాల్చా, పచ్చిపులుసు, నల్ల సల్లచారు, చింతతొక్కు, ముంత శనగలు, గుడాలు, మురుమురాలు, అటుకులు, చుడువా, గరంగరం మసాలాలు, సకినాలు, భక్షాలు ఇలా ఎన్నెన్నో తెలంగాణ వంటకాలు అతిథులకు రుచులను పంచాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ నాయకుల మధ్య ఐక్యత, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లను ప్రపంచానికి చాటిచెప్పేలా బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ సమ్మేళనాన్ని 2005లో ప్రారంభించారు. రెండు దశాబ్దాలుగా ప్రతి ఏటా దసరా మరుసటి లేదా ఆ మరుసటి రోజు అలయ్ బలయ్ సమ్మేళనాన్ని అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా అంతే ఘనంగా నిర్వహించారు.

ఏఐ ఏజెంట్లతో ముంచుకొస్తున్న సైబర్ దాడులు

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం హ్యాకర్ల చేతిలో విధ్వంసకర ఆయుధంగా మారుతుండటంతో భారతీయ ఆర్థిక వ్యవస్థ ముఖ్యంగా బ్యాంకింగ్ రంగం కొత్త రకాల సవాళ్లను ఎదుర్కొంటోంది. సాంప్రదాయ పద్ధతుల్లో నెట్‌వర్క్ వ్యవస్థల్లోకి ప్రవేశించడానికి హ్యాకర్లకు కొన్ని రోజుల సమయం పట్టేది, కానీ ఇప్పుడు ఓపెన్ సోర్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏజెంట్లను ఉపయోగించి కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే అత్యంత భద్రత కలిగిన కంప్యూటర్ వ్యవస్థల్లోకి చొరబడి తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నారని భారత సైబర్ భద్రతా సంస్థ సర్ట్ ఇన్ తన తాజా హెచ్చరికల్లో వెల్లడించింది. దీనికి సంబంధించి సర్ట్ ఇన్ జారీ చేసిన అడ్వైజరీ ప్రకారం ముప్పు రెండు కోణాల్లో విస్తరిస్తోంది. ఒకవైపు సైబర్ నేరగాళ్లు అధునాతన సాధనాలను వాడుతూ దాడులకు తెగబడుతుంటే, మరొకవైపు వివిధ సంస్థల ప్రతినిధులుగా చలామణి అయ్యే ఏఐ ఏజెంట్లు ముందస్తు అనుమతి లేకుండానే కీలక సమాచారాన్ని సేకరిస్తున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన ఆర్థిక స్థిరత్వ నివేదిక ప్రకారం మునుపెన్నడూ లేని విధంగా ర్యాన్సమ్‌వేర్, ఫిషింగ్ దాడుల కంటే ఏఐ ఆధారిత సైబర్ దాడులే భారతీయ బ్యాంకింగ్ రంగానికి అత్యంత తీవ్రమైన తక్షణ ముప్పుగా పరిణమించాయి. దేశంలోని సుమారు ముప్పై మూడు వాణిజ్య బ్యాంకులు మరియు పది ప్రముఖ బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలపై నిర్వహించిన సమగ్ర సర్వేలో ప్రతికూల ఫలితాలు వెల్లడయ్యాయి. బ్యాంకులు తమ సైబర్ భద్రతా ప్రమాణాలను ఎంతగా పెంచుతున్నప్పటికీ, ఏఐ రోజురోజుకూ సాధిస్తున్న సాంకేతిక పురోగతి వల్ల రాబోయే విపత్తులను ముందస్తుగా ఊహించి అడ్డుకోవడం అత్యంత క్లిష్టంగా మారుతోందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా ఏఐ సాంకేతికత ద్వారా మానవ స్వరాన్ని హుందాగా అనుకరించే వాయిస్ క్లోనింగ్, మోసపూరిత డీప్‌ఫేక్ వీడియోలు, తప్పుదోవ పట్టించే సందేశాల ఆధారంగా యుపిఐ చెల్లింపుల మోసాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. సాంకేతిక పరంగా కొంత బలహీనంగా ఉండే సహకార బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ ఐటీ విభాగాలు ఈ సైబర్ దాడులకు ప్రధాన లక్ష్యాలుగా మారే ప్రమాదం ఉందని ఆర్థిక, సాంకేతిక రంగాల విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖ భద్రతా సంస్థల సర్వేల ప్రకారం ప్రతిపాదిత యాభై ఏడు శాతం భారతీయ సంస్థలకు తమ నెట్‌వర్క్‌లలో పనిచేస్తున్న ఏఐ ఏజెంట్ల కార్యకలాపాలపై పూర్తి స్థాయి పర్యవేక్షణ కొరవడింది, అంతేకాకుండా అరవై మూడొక శాతం సంస్థలు ఏదో ఒక సమయంలో ఏఐ ఆధారిత అనుమానాస్పద సైబర్ ముప్పును ఎదుర్కొన్నట్లు అంగీకరించాయి. ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగాలు సైబర్ డిఫెన్స్ కేటాయింపులను పెంచుతూ ప్రత్యేక వ్యూహాలను రచిస్తున్నప్పటికీ, చివరికి ఖాతాదారుల వ్యక్తిగత అప్రమత్తతే ప్రధాన రక్షణ కవచంగా నిలుస్తోంది. ఫోన్ సంభాషణల్లో ఎవరైనా పరిచయస్తుల గొంతుతో అత్యవసరంగా డబ్బు అడిగితే వెంటనే చెల్లించకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో నిర్ధారించుకోవడం, ఓటీపీ లేదా పిన్ సంఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోకపోవడం, తెలియని అవరిచిత లింక్‌లను క్లిక్ చేయకపోవడం వంటి ప్రాథమిక జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి. ఏదైనా మోసం జరిగిన క్షణంలోనే జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ సంఖ్య పందొమ్మిది మూడుకి లేదా సంబంధిత బ్యాంకుకు తక్షణమే ఫిర్యాదు చేయడం ద్వారా ఆర్థిక నష్టాన్ని నివారించవచ్చు. ముప్పు పెరుగుతున్న వేగంతో పోలిస్తే రక్షణ చర్యలు కూడా నిరంతరం ఆధునీకరించబడుతున్నాయి కాబట్టి ఖాతాదారులు భయాందోళనలకు గురికాకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండటమే సమగ్ర పరిష్కారం.

వరంగల్ కోట అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్..

కాకతీయ వైభవానికి ప్రతీకగా నిలిచిన వరంగల్ కోట అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఖిల్లా వరంగల్‌తో పాటు హనుమకొండ నగరంలోని కీలక ప్రాంతాల్లో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనుల కోసం మొత్తం రూ. 382 కోట్ల కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో ఖిల్లా వరంగల్ పునరుద్ధరణ, సెంట్రల్ ప్లాజా నిర్మాణం, బస్ టెర్మినల్, వేయి స్తంభాల ఆలయం పరిసరాల అభివృద్ధి, మ్యూజికల్ గార్డెన్ వంటి కీలక ప్రాజెక్టులను చేపట్టనున్నారు. ఈ పనులన్నింటినీ కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) పర్యవేక్షణలో నిర్వహించనుండగా, ప్రాజెక్టుల అమలుకు ప్రపంచ బ్యాంకు నిధులను వినియోగించనున్నారు. వరంగల్ ప్రాంతంలోని చారిత్రక కట్టడాలు పరిరక్షణతో పాటు మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే విస్తృత ప్రయత్నాల్లో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పర్యాటక రంగంలో వరంగల్ నగరానికి మరింత గుర్తింపు లభించడంతో పాటు, నగర రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని అధికారులు భావిస్తున్నారు.

ప్రభుత్వంపై వ్యతిరేకతే మన బలం..

కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని బీఆర్ఎస్ గట్టిగా భావిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోసి సుందిళ్ల, అన్నారం బ్యారేజీల మీదుగా ఎల్లంపల్లి జలాశయానికి తరలించాలని గులాబీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. గోదావరిలో నీరు సమృద్ధిగా దిగువకు వెళ్తున్నప్పటికీ ప్రభుత్వం ఎత్తిపోతలపై నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడుతున్నారు. సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు సురక్షితంగా ఉన్నాయని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ నివేదిక ఇచ్చినప్పటికీ, అధికార పక్షం స్పందించకపోవడంపై విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని ఎత్తిపోసి ఎల్లంపల్లికి తరలిస్తే సాగునీటితోపాటు తాగునీటి అవసరాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని బీఆర్ఎస్ వాదిస్తోంది. ముఖ్యంగా సింగూరు జలాశయంలో నీటి నిల్వలు తగ్గడం, హైదరాబాద్ నగర తాగునీటి అవసరాలకు గోదావరి జలాలు అత్యంత కీలకం కానున్నాయని హెచ్చరిస్తున్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలకు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు మేడిగడ్డ బ్యారేజీని త్వరలోనే సందర్శించనున్నారు.

ప్రభుత్వ వ్యతిరేకతే బలమంటూ ఎమ్మెల్సీ ఎన్నికలపై గులాబీ వ్యూహం

మరోవైపు రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై పెరుగుతున్న ప్రజా వ్యతిరేకతను అనుకూలంగా మలచుకోవాలని బీఆర్ఎస్ నాయకత్వం భావిస్తోంది. రాబోయే ఎమ్మెల్సీ స్థానాల్లో ఘనవిజయం సాధించడమే లక్ష్యంగా పకడ్బందీ వ్యూహరచన చేస్తోంది. ఎల్?నినో ప్రభావంతో కరవు పరిస్థితులు, తాగునీటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్న తరుణంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడంతో పాటు, ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నిర్ణయించింది. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేసేలా పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు.స్తున్నారు. ఈ సంవత్సరం కూడా అంతే ఘనంగా నిర్వహించారు.

కార్మికలోకానికి కొండంత అండ..

తెలంగాణ ప్రాణనాడి, నల్లబంగారు నిధి సింగరేణిని కాపాడుకోవడంలోనూ.. లక్షలాది మంది శ్రామిక సోదరుల హక్కుల పరిరక్షణలోనూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తన అసమాన నాయకత్వ పటిమను చాటుకున్నారు. కార్మికుల సంక్షేమమే పరమావధిగా, సంస్థ పరిరక్షణే శ్వాసగా పోరాడుతున్న కేటీఆర్ సమర్థవంతమైన దిశానిర్దేశం వల్ల సింగరేణి బొగ్గు గని కార్మిక లోకం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తోంది. తెలంగాణ భవన్‌లో గురువారం జరిగిన సింగరేణి ప్రాంత ప్రజాప్రతినిధులు, టీబీజీకేఎస్ ముఖ్యాధికారుల సమావేశంలో కేటీఆర్ చూపిన చొరవ, వ్యూహాత్మక ఆలోచనా విధానంపై శ్రేణులు ప్రశంసల జల్లు కురిపించాయి.

కార్మికుల సంక్షేమానికి రాజీలేని నాయకుడు

గోదావరిఖనిలో ఉవ్వెత్తున సాగిన 'సింగరేణి కార్మిక గర్జన' అపూర్వ విజయం సాధించిన నేపథ్యంలో, విజయోత్సాహంతో కేటీఆర్ పార్టీ నాయకులకు, శ్రామిక నేతలకు దిశానిర్దేశం చేశారు. అతి తక్కువ సమయంలో భారీ సభను విజయవంతం చేసి కార్మిక శ్రేణులను ఏకం చేసిన కేటీఆర్ నాయకత్వాన్ని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. కేటీఆర్ గారు నాయకత్వం వహిస్తుంటే తమ ఉద్యోగాలకు, హక్కులకు ఎప్పటికీ ముప్పు రాదనే కొండంత ధైర్యాన్ని ప్రతి కార్మికుడు పొందుతున్నారని సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు కొనియాడారు.

ప్రైవేటీకరణ కుట్రలకు చెక్ పెడుతున్న ప్రజానేత

సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ కోరల్లోకి నెట్టే కుట్రలను, సంస్థలో జరుగుతున్న అవకతవకలు, అక్రమ టెండర్లను అడ్డుకోవడంలో కేటీఆర్ అగ్రభాగాన నిలిచారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిర్భయంగా ఎండగడుతూ, సింగరేణికి రావాల్సిన నిధులు, బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని కాపాడేందుకు ఆయన వేస్తున్న అడుగులు శ్రామిక విప్లవానికి ఊపిరిపోస్తున్నాయి. కార్మికులకు దక్కాల్సిన లాభాల వాటా, బోనస్, వారసత్వ (ఆధారిత) ఉద్యోగాలు, మెరుగైన వైద్య వసతుల కల్పనలో బిఆర్ఎస్ హయామే శ్రామిక స్వర్ణయుగమని కార్మిక నేతలు గుర్తు చేసుకున్నారు.

శ్రామిక శక్తిని నడిపించే నవ సమరశంఖమా

రాబోయే సింగరేణి కార్మిక సంఘం ఎన్నికలను ఎదుర్కొనేందుకు టీబీజీకేఎస్ నాయకులకు, కార్యకర్తలకు కేటీఆర్ స్పష్టమైన కార్యాచరణను అందించారు. సింగరేణి బొగ్గు గని ప్రాంతాల్లో ప్రజల నుంచి, శ్రామికుల నుంచి బిఆర్ఎస్ పార్టీపై రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణ వెనుక కేటీఆర్ కష్టపడే తత్వం, పారదర్శక ఆలోచనా విధానమే కారణమని నొక్కి చెప్పారు. శ్రామిక లోకానికి అండగా నిలుస్తూ, తెలంగాణ నల్లబంగారపు కిరీటాన్ని కాపాడేందుకు కేటీఆర్ సాగిస్తున్న ఈ పోరాటం రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చైతన్యానికి నాంది పలికింది!

తెలంగాణపై బీజేపీ ప్రత్యేక దృష్టి
డిసెంబర్‌లో ప్రధాని మోదీ పర్యటన..?

తెలంగాణలో ప్రధాని మోదీ పర్యటన డిసెంబర్ నెలలో ఉంటుందని రాష్ట్ర బీజేపీ స్పష్టం చేసింది. వరంగల్ లో రైల్వే మ్యాన్ ఫ్యాక్చరింగ్ సెంటర్, కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్క్ ను జాతికి అంకితం చేయనున్నట్లు సమాచారం. ఇదే క్రమంలో నవంబర్ లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటిస్తారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. మొత్తానికి పశ్చిమ బెంగాల్ తర్వాత బీజేపీ తెలంగాణపై ఫోకస్ చేసినట్లుగా కనిపిస్తోంది.

హైదరాబాద్ లోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో రామచందర్ రావు అధ్యక్షతన ముఖ్యనేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావులు పాల్గొన్నారు. బీజేపీ ముఖ్యనేతలు, వివిధ మోర్చాల అధ్యక్షులు, ఇతర నేతలు కూడా ఉన్నారు.

హైదరాబాద్ లో భారీ ఎత్తున బీజేపీ ర్యాలీ

ముఖ్యనేతల సమావేశంలో బీజేపీ కీలక నిర్ణయాలు తీసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తెలంగాణ బీజేపీ నవంబర్ 1న హైదరాబాద్ లో భారీ ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టనుంది. సర్ పై కాంగ్రెస్, కాక్రోచ్ జనతా పార్టీలు చేస్తున్న రాద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీ వివిధ కార్యక్రమాలు నిర్వహించనుంది. ఈ రెండు పార్టీలకు వ్యతిరేకంగా హైదరాబాద్ లో భారతీయ జనతా పార్టీ పాదయాత్ర చేయనున్నట్లు వెల్లడించింది. ప్రజాస్వామ్యాన్ని రక్షించండి, గుంపు సామ్యాన్ని ఓడించండి అంటూ తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు పిలుపునిచ్చారు. దేశాన్ని బీజేపీ మాత్రమే రక్షిస్తుందనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు.

కొండారెడ్డిపల్లిలో ఎన్ని ఓట్లు పోయాయి?

ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న రాహుల్ గాంధీ తెలంగాణలో జరుగుతున్న అరెస్టులపై సమాధానం చెప్పాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణలో బీజేపీ నేతలు నిరసన వ్యక్తం చేస్తామనగానే వెంటనే అరెస్టులు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సర్ ప్రక్రియలో కొండారెడ్డిపల్లిలో ఎన్ని ఓట్లు పోయాయో వాళ్లను వెంకటేశ్వర స్వామి గుడికి తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. హైదరాబాద్ లో ఓట్లు తగ్గడానికి కారణం సొంత గ్రామాల్లోనే ఓటు ఉండాలనుకుంటున్నారని తెలిపారు. బీసీల పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మంత్రివర్గంలో బీసీల జనాభాకు అనుగుణంగా 56 శాతం మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జగిత్యాల కలెక్టరేట్ లో ఘనంగా ప్రజా వీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలు

జగిత్యాల, అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక):

నిజాం నిరంకుశత్వానికి భూస్వామ్య వ్యవస్థ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి ఆకలితో అలమటించే నిరుపేదల కడుపు నింపిన బహుజన వీరుడు ప్రజా వీరుడు తెలంగాణ రాబిన్ హుడ్ 'పండగ సాయన్న' జయంతి ఉత్సవాలను గురువారం జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హాజరై పండుగ సాయన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వీరుడు తెలంగాణ



రాబిన్ హుడ్ గా పిలవబడే పండుగ సాయన్న నిజాం నిరంకుశ పాలన కు వ్యతిరేకంగా అణగారిన వర్గాల ఆకలి తీర్చేందుకు ఆనాడు నిజం ప్రభువుల ధాన్యం కారాగాన్ని కొలగొట్టి వాటిని పేదలకు పంచి పెట్టేవాడు అని అన్నారు. ధనవంతుల నుండి పెట్టు బడుదారుల వ్యవస్థ నుండి భూస్వాముల నుండి అణగారిన వర్గాలను అణిచివేతకు గురి కాకుండా వారిపై తిరుగుబాటు చేశాడన్నారు. తెలంగాణ ప్రాంత వాసిగా మహబూబ్ నగర్ జిల్లాలో పుట్టిన పండుగ సాయన్న నిజాం పాలన పై అలుపెరుగని పోరాటం చేశాడని ఆయన చిన్నప్పటి నుండే పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప మహనీయుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి జయరాజ్ కలెక్టరేట్ ఏఓ కిషన్ సిబ్బంది బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల నియోజకవర్గానికి యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్

-25 ఎకరాల్లో నిర్మాణం 25 న ఆదివారం
మంత్రుల చేత శంకుస్థాపన
-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ జగిత్యాల నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను తాటిపల్లి--మొరపల్లి శివారులోని 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్నారు. అక్టోబర్ 25 తేదీన ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. మండల స్థానిక నాయకులతో కలిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ స్థలాన్ని శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించే సభా ప్రాంగణాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం





విద్యారంగా అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తోందన్నారు. జగిత్యాల నియోజకవర్గానికి ప్రతిష్టాత్మకమైన ఈ పాఠశాల మంజూరు కావడం సంతోషకరమని 25 ఎకరాల్లో అత్యాధునిక వసతులతో పాఠశాల ఏర్పాటుతో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులు స్థానిక నాయకులతో సమన్వయం చేసుకుని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

జగిత్యాల జిల్లా నియోజకవర్గ విద్యార్థుల భవిష్యత్తుకు యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఒక గొప్ప వరంగా నిలుస్తుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య ఎఎంసీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి పాక్స్ చైర్మెన్ కొలుగూరి దామోదర్ రావు టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్ సర్పంచులు కట్ట రాజేందర్ గంగారెడ్డి ఆనంద్ రెడ్డి తహశీల్దార్ హకీం మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం నాయకులు సమీండ్ల శ్రీనివాస్ ఎఎంసీ వైస్ చైర్మన్ అబ్బూరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణి ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల, అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని మోతే రోడ్డు జిల్లా పార్టీ కార్యాలయంలో జగిత్యాల పట్టణానికి చెందిన 111 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.52,04,450 విలువైన చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందని



అన్నారు. చికిత్స ఖర్చుల భారంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తూ భరోసా కల్పిస్తోందని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి ద్వారా సహాయం అందేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణిశ్రీనివాస్ ఎఎంసీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి పాక్స్ చైర్మెన్ దామోదర్ రావు మాజీ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్ టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్ గట్టు సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు కో-ఆప్షన్ సభ్యులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఘనంగా పండుగల సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు

బొంరాస్‌పేట(అక్టోబర్ 22) తెలంగాణ పత్రిక:

తెలంగాణ చరిత్రలో ప్రత్యేక గుర్తింపు పొందిన పండుగల సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను బొంరాస్‌పేట మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని భూలక్ష్మి చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, అభిమానులు, ప్రజలు పాల్గొని పండుగల సాయన్న ముదిరాజ్ సేవలను స్మరించుకున్నారు. సాయన్న ముదిరాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పండుగల సాయన్న ముదిరాజ్ ధైర్యసాహసాలు, ప్రజల పట్ల ఆయన చూపిన సేవాభావం, అన్యాయాన్ని ఎదిరించిన పోరాట స్ఫూర్తి నేటి



తరానికి, భావితరాలకు ఆదర్శమని అన్నారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం, సామాజిక చైతన్యం కోసం పోరాడిన మహనీయుల చరిత్రను యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం సాయన్న ముదిరాజ్ జయంతికి అధికారిక గుర్తింపు కల్పించడం ముదిరాజ్ సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు. పండుగల సాయన్న ముదిరాజ్ జీవిత చరిత్ర, ఆయన చేసిన సేవలు, పోరాట స్ఫూర్తిని గ్రామగ్రామాన ప్రచారం చేసి యువతకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఏడాది జయంతి వేడుకలను ఐకమత్యంతో నిర్వహిస్తూ సమాజ ఐక్యతను చాటాలని కోరారు. మహనీయుల జయంతి వేడుకలు కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా వారి ఆశయాలను ఆచరణలోకి తీసుకువచ్చేలా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సేరి రాజేష్ రెడ్డి, వీబీజీ రాంజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గండిడ్ నరసింహులు గౌడ్, స్థానిక సర్పంచ్ కొవ్వూరు వీరేశలింగం, బి. నరసింహులు నాయుడు, బి. బాబాయ్ నాయుడు, తిరుపతయ్య, జగదీష్ సాగర్, శేఖర్ యాదవ్, నరేందర్, మైపాల్, పి. అనంతయ్య, కె. అంజిలయ్యతో పాటు ముదిరాజ్ సంఘం నాయకులు, పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

కామారెడ్డి, అక్టోబర్ 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణలో ధైర్యసాహసాలకు, ప్రజా పోరాటాలకు ప్రతీకగా నిలిచిన పండుగ సాయన్న జయంతి వేడుకలను గురువారం కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఎప్ప ఉమారాణి శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య, సహాయ బీసీ అభివృద్ధి అధికారి మామిండ్ల చక్రధర్ పాల్గొని పండుగ సాయన్న జీవితం, ధైర్యసాహసాలు, ప్రజల కోసం ఆయన చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. పండుగ సాయన్న చరిత్రను భావితరాలకు తెలియజేస్తూ, సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక చైతన్యం పెంపొందించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు. ఈ



కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ పున్న రాజేశ్వర్ ముదిరాజ్, మాజీ జడ్పీటీసీ నంద రమేష్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు గజ్జల భిక్షపతి ముదిరాజ్, పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కల్ల గంగారాజం ముదిరాజ్, కౌన్సిలర్లు కల్ల గణేష్ ముదిరాజ్, భాను ప్రసాద్ ముదిరాజ్, బీసీ విద్యార్థి జిల్లా అధ్యక్షులు నీలా నాగరాజు ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు బట్టు విట్టల్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు, బహుజన సంఘ నాయకులు కొత్తపల్లి మల్లయ్య, ఒడ్డెర ఎల్లయ్య, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి నాగరాజుతో పాటు నరేష్, పవన్, సునీత, స్వామి, శాంతీష్ తదితరులు పాల్గొన్నారు. పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

నేడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

-మెగా రక్తదాన శిబిరం
-యువత అత్యధిక సంఖ్యలో పాల్గొనాలి

పాలకుర్తి అక్టోబర్ 22(తెలంగాణ పత్రిక):



పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ఐపీఎస్ ఆదేశాల మేరకు వర్ధన్నపేట సబ్ డివిజన్ స్థాయి రక్తదాన శిబిరాన్ని, పాలకుర్తి పోలీస్ వారి ఆధ్వర్యంలో నేడు 23.10.2026 రోజున ఉదయం 9 గంటలకు పాలకుర్తి గ్రామంలోని బషారత్ గార్డెన్ లో రక్తదాన శిబిరం నిర్వహించ బడుతుంది. ఇట్టి కార్యక్రమానికి వర్ధన్నపేట ఎసిపి అంబటి నరసయ్య , సిఐ భరత్ సుమన్ ,ఎస్సై సృజన్ కుమార్ హాజరు అవుతారు.కావున ప్రజా ప్రతినిధులు, యువకులు అధిక సంఖ్యలో రక్తదాన శిబిరానికి హాజరై రక్త దానం చేసి శిబిరాన్ని విజయవంతం చేయాల్సిందిగా పాలకుర్తి పోలీస్ శాఖ కోరుతున్నారు.

ప్రయాణికుల రద్దీతో కిక్కిరిసిన ఖమ్మం బస్టాండ్



ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక)


దసరా సెలవులు వరుసగా15 రోజులు రావడంతో హైదరాబాదు నుండి సొంత గ్రామాలకి వెళ్లిన ప్రజలు గురువారంతో సెలవులు ముగియటంతో హైదరాబాద్ వెళ్లడానికి ప్రయాణికులు ఖమ్మం బస్టాండ్ లో కిటకిటలాడారు బస్సు సీట్ల కోసం తొక్కిసలాటతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఫ్రీ బస్సులు నడపకుండా, లగ్జరీ బస్సులను నడపడంతో మహిళలు తిట్టుకున్నారు. ఆర్టీసీ అధికారులు సెలవులను దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులకు సరిపడ బస్సులను ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారని పలువురు వాపోయారు. ప్రజల రవాణా అవసరాలని పసిగట్టిన అధికారులు, ఫ్రీ బస్సులు నిలిపివేసి, లగ్జరీ బస్సుల ద్వారా అదనపు చార్జీలు వసూలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకున్న వారు పత్రాలు సమర్పించాలి

తెలంగాణ పత్రిక చారకొండ అక్టోబర్ 22:

చంద్రాయన్‌పల్లి గ్రామం నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సంబంధిత పత్రాలను అధికారులకు సమర్పించాలని ఆర్ఐ (గిర్దవర్) సుజాత సూచించారు. గ్రామం నుంచి సుమారు 25 మంది పట్టభద్రులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తు పత్రం, డిగ్రీ మెమో, ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలను గెజిటెడ్ అధికారితో ధ్రువీకరించి సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. అలాగే డిగ్రీ మెమో, ఒరిజినల్ సర్టిఫికెట్లతో సంబంధిత ఆర్ఐ (గిర్దవర్) సుజాత, గ్రామ పంచాయతీ అధికారి (జీపీఓ) ఆంజనేయులును సంప్రదించి పత్రాలు సమర్పించాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న పట్టభద్రులు ఈ విషయాన్ని గమనించి, అవసరమైన పత్రాలను సకాలంలో సమర్పించాలని అధికారులు సూచించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




పాలకుర్తి అక్టోబర్ 22(తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎటర్నల్ హాస్పిటల్ సహకారంతో రోగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షులు పోగు శ్రీనివాస్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఎప్పుడూ ప్రజల పక్షాన పేదలకు అభాగ్యులకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు ఉచిత వైద్య శిబిరంలో సుమారు వందమందికి పైగా వైద్య సేవలు పొందినట్లు పోగు శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిత డాక్టర్ నరేష్ లయన్స్ క్లబ్ సభ్యులు రాఘవరావు కృపాకర్ చిదురాల మహేందర్ ఒర్రె వెంకన్న పన్నీరు సారంగపాణి బజ్జూరి వేణుగోపాల్ గాదెపాక ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

అయ్యప్ప దీక్షలు ప్రారంభం

పాలకుర్తి,అక్టోబర్ 22(తెలంగాణ పత్రిక):



పాలకుర్తి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజ మహోత్సవాల సందర్భంగా అయ్యప్ప స్వామి దివ్య దీక్షలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. గురుస్వాముల చేతుల మీదుగా భక్తులు భక్తిప్రపత్తులతో అయ్యప్ప మాలధారణ గావించారు. శరణుఘోషతో మారుమోగు తున్న ఆలయ ప్రాంగణం. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు గురుస్వాములు పూజారులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకం చెక్కులు అందజేత



సారంగాపూర్, అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో బ్యాంకు మేనేజర్ వెంకట్ రెడ్డి ఫైనాన్సియల్ లిటరసీ అధికారుల ఆధ్వర్యంలో జనసురక్ష క్యాంపెయిన్ నిర్వహించగా సర్పంచ్ బాస మహేష్ హాజరయ్యారు. కార్యక్రమంలో బ్యాంకు అందిస్తున్న సేవల గురించి వివరించారు. అనంతరం గ్రామానికి చెందిన సిలివేరి నీరజ భర్త లక్ష్మీనారాయణ నెల రోజుల క్రితం పాము కాటుకు గురయ్యి మరణించారు. తమ్మ నర్సయ్య రెండు నెలల క్రితం అనారోగ్య సమస్యలతో మరణించగా వారికి ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకం ఉండడంతో సారంగాపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ప్రత్యేక చొరవ తీసుకుని నామినీ సిలివేరి లక్ష్మీనారాయణకు మరియు తమ్మ లలితకు 2 లక్షల రూపాయల చెక్కులను రేచపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ బాస మహేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్సియల్ లిటరసీ అధికారులు విజయ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి సౌజన్య బేర మహేష్ తదితరులు ఉన్నారు.

హంగర్గలో ఘనంగా 174వ. పండుగ సాయన్న జయంతి వేడుకలు

-సర్పంచ్ నీరడి ఉదయ్ భాస్కర్ ఆధ్వర్యంలో...




పోతంగల్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 22.

పోతంగల్ మండలంలోని హంగర్గ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నీరడి ఉదయ్ భాస్కర్ ఆధ్వర్యంలో పండుగ సాయన్న 174వ. జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... తెలంగాణ రాబిడ్ అమరవీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ 174వ. జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలం గాణలో ధైర్యసహసాలకు ప్రజా పోరాటాలకు ప్రతీకగా నిలిచిన వీరుడూ పండుగ సాయన్న అని కొనియాడారు. ఆయన ధైర్య సాహసాలను గుర్తు చేసుకుంటూ, ప్రజల కోసం చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉదయ్ భాస్కర్ ఉప సర్పంచ్ దుర్కి గోపాల్ పంజా బలరాం ముత్యాల పండరి ఈరయప్ప మహారాజ్ యువకులు గిరిధర్ విట్టల్ గ్రామ స్థాయి అధికారు లు...ఇంచార్జీ జిపి కార్యదర్శి సత్యనారాయణ గౌడ్ గ్రామ పాలన అధికారి నరేష్ అంగన్వాడి టీచర్ స్వరూప ఆశ కార్యకర్తలు సునీత సమత ఐకెపి సిఏ ఉమ పిట్ల వెంకటేశ్వర్లు తిరుపతి గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ం

ఘనంగా పండుగ సాయన్న జయంతి

తానూర్:22అక్టోబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలో గురువారం ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పండుగ సాయన్న ఆశయాలను, ధైర్యసాహసాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు, సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

చరిత్ర గర్వించదగ్గ వీరుడు పండుగ సాయన్న

-పాలకుర్తిలో ఘనంగా జయంతి వేడుకలు

-విగ్రహ ప్రతిష్ఠకు శంకుస్థాపన.. సాయన్న వీరత్వం, సేవలను స్మరించుకున్న నాయకులు

పాలకుర్తి, అక్టోబర్ 22(తెలంగాణ పత్రిక):





చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదిం చుకున్న వీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలను పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఘన ంగా నిర్వహించా రు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన పండుగ సాయన్న జయంతిని పురస్కరిం చుకుని పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్ఠ కమిటీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమంతోపాటు విగ్రహ ప్రతిష్ఠకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. మామిండ్ల సోమయ్య (ఎంఎస్) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో పలువురు నాయకు లు, ప్రజా ప్రతినిధులు, సామాజికవర్గ ప్రతినిధులు పాల్గొని పండుగ సాయన్న సేవలను, వీరత్వాన్ని స్మరించు కున్నారు.

భావితరాలకు స్ఫూర్తిదాయకం పండుగ సాయన్న జీవితం

ఈ సందర్భంగా మామిండ్ల సోమయ్య మాట్లాడుతూ, పండుగ సాయన్న కేవలం ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి మాత్రమే కాదని, ఆయన జీవితం, పోరాట స్ఫూర్తి సమాజమంతటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చరిత్రలో పండుగ సాయన్నకు విశిష్ట మైన స్థానం ఉందని, ఆయన వీరత్వాన్ని, సేవల ను నేటి తరంతోపాటు భావితరాలకు పరిచయం చేయా ల్సిన అవసరం ఉందని అన్నారు. చరిత్రలో అనేక మంది వీరులు, ప్రజల కోసం పోరాడిన వ్యక్తులు కాలక్రమంలో తగిన గుర్తింపునకు నోచుకోలేదని, అలాంటి మహనీయుల జీవితాల ను వెలుగులోకి తీసుకు రావడం సమాజ బాధ్యతని తెలిపారు. పండుగ సాయన్న చరిత్రను విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా ఆయన పోరాట స్ఫూర్తిని ప్రజలకు చేరువ చేయవచ్చని అన్నారు.

విగ్రహ ప్రతిష్ఠతో చరిత్రకు గుర్తింపు

పాలకుర్తి కేంద్రంలో పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్ఠ కోసం శంకుస్థాపన చేయడం ఈ కార్యక్రమంలో ముఖ్య ఘట్టంగా నిలిచింది. మహనీయు ల విగ్రహాలు కేవలం స్మారక చిహ్నాలుగా మాత్రమే కాకుండా, వారి జీవితాలను, ఆశయాలను, పోరాటాలను నిరంతరం గుర్తుచేసే స్ఫూర్తి కేంద్రాలుగా నిలుస్తాయని కార్యక్రమ ంలో పాల్గొన్నవారు. పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్ఠ ద్వారా ఆయన చరిత్రను స్థానిక ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, కొత్త తరానికి ఆయన గురించి తెలుసుకునే అవకాశం కల్పించవచ్చనే అభిప్రాయం వ్యక్త మైంది. చారిత్రక వ్యక్తుల జీవితా లను అధ్యయనం చేయడం, వారి సేవలను గుర్తించ డం, సమాజానికి వారి ప్రాధాన్యాన్ని తెలియ జేయడం ద్వారా చరిత్ర పట్ల అవగాహన పెరు గుతుందని పేర్కొన్నారు.

సామాజిక చైతన్యానికి జయంతి వేడుకలు

మహనీయుల జయంతి వేడుకలు వారి జీవితాలను స్మరించుకోవడంతోపాటు, సమాజ చరిత్రను గుర్తు చేసుకునే సందర్భాలు కూడా. ముఖ్యంగా చరిత్రలో తగిన ప్రాచుర్యం పొందని వీరుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం, వారి జీవిత విశేషాలను సేక రించడం, భవిష్యత్ తరాలకు అందించడం అవసరం. ఈ నేపథ్యంలో పాలకుర్తిలో పండుగ సాయన్న జయంతి నిర్వహణ, విగ్రహ ప్రతిష్ఠకు శంకుస్థాపన చేయడం ప్రాధాన్యం సంతరించు కుంది. పండుగ సాయన్న వంటి చారిత్రక వ్యక్తుల జీవితాలను మరింత లోతుగా అధ్యయనం చేసి, వారి చరిత్రను పుస్తకాలు, వ్యాసాలు, సభలు, సాంస్కృతిక కార్యక్ర మాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సొసైటీ అధ్యక్షుడు మామిండ్ల శ్రీనివాస్, కార్యదర్శి జీడి నిరంజన్, వార్డు సభ్యు లు కవిత, శోభన్, దాసరి అనూష, మధు, కత్తి దస్తగిరి, సొసైటీ మాజీ కార్యదర్శి మామిండ్ల యాకయ్య, , మామిండ్ల తప్ప యాకయ్య, జీడి మనోహర్, ముద్దుల బోయిన నరసయ్య, మామి ండ్ల సొమ్ములు, రేగుల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల స్మారకార్థం రక్తదాన శిబిరం





- రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచిన యువత.. పాల్గొన్న ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు

ఆత్మకూర్, అక్టోబర్ 22, తెలంగాణ పత్రిక:

పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని పరకాల పోలీస్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలకు చెందిన యువకులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. రక్తదానం ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసీపీ అంకిత్ కుమార్, డీసీపీ సతీష్ బాబు, ఆత్మకూరు సీఐ బాబూలాల్, పరకాల, శాయంపేట సిఐలు హాజరయ్యారు. రక్తదానం చేసిన యువకులు, ప్రజాప్రతినిధులను వారు అభినందించారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి హరీశ్‌రావు ఆర్థిక సాయం

-గట్లమల్యాలలో బాధిత కుటుంబానికి రూ.5 వేల అందజేత

నంగునూరు, అక్టోబరు 22(తెలంగాణ పత్రిక):



సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాలలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చామంతుల ఎల్లవ్వ కుటుంబానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆర్థిక సాయం అందించారు. ఎల్లవ్వ మృతి విషయాన్ని గ్రామ పెద్దలు హరీశ్ రావు దృష్టికి తీసుకువెళ్ళారు. స్పందించిన హరీశ్ రావు తక్షణ సాయంగా రూ.5 వేలు పంపించారు. హరీశ్ రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇంగే నరేశ్, ఉప సర్పంచ్ తిప్పని శ్రీనివాస్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు రేణుక వేణుగోపాల్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రబాబు, వార్డు సభ్యులు లోకటి సత్తయ్య, నోముల రవీందర్, బీఆర్ఎస్ నాయకులు పుట్ట వెంకన్న, చామంతుల అశోక్, రంగు కిషన్ తదితరులు పాల్గొన్నారు.


పాపన్నపేటలో ఘనంగా తెలంగాణ వీరుడు పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు

పాపన్నపేట, అక్టోబర్ 22: (తెలంగాణ పత్రిక)



తెలంగాణ గడ్డపై నిజాం రజాకార్ల దౌర్జన్యాలను ఎదిరించి, పేద ప్రజల పక్షాన నిలిచిన తెలంగాణ రాబిన్ హుడ్, స్వాతంత్ర్య సమరయోధుడు పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలు పాప న్నపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహి ంచారు. మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు మండల అధ్యక్షుడు కిష్టయ్య అధ్యక్షత వహించారు. ముందుగా పండుగ సాయన్న చిత్రప టానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పిం చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... దొరల గడీలపై దాడి చేసి, పేదల సొమ్మును పేదలకే పంచిన మహోన్నత వ్యక్తి పండుగ సాయన్న అని కొనియాడారు. ఆయన త్యాగాన్ని, పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, ముదిరాజ్ జాతి అభివృద్ధికి, ఐక్యతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మం డల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ముశెట్టి కిష్టయ్య. ఉపాధ్యక్షుడు బుడిమె సత్యనారాయణ, యువ జన మండల అధ్యక్షుడు కిరణ్, ముదిరాజ్ నాయ కులు టేక్మాల్ సాయిలు, బొక్కల బాగయ్య, ఏసు వెంకటే శం, ఆంజనేయులు, విఠల్, మల్లేశం, లక్ష్మణ్ తదితర ముదిరాజ్ సంఘం నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి పెద్ద వాగు మత్తడి ఎండిపోతుడంపై ఆందోళన... తాగునీటికే కటకటలాడే ప్రమాదం!






అక్టోబరు 22(తెలంగాణ పత్రిక)

యాసంగి పంటల సాగు దేవుడెరుగు... కనీసం గొంతు తడుపుకోవడం కూడా కష్టమేనంటూ స్థానిక ప్రజలు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొగుళ్ళపల్లి మండలంలోని కోర్కిశాల వాగు మత్తడి లో నీటి నిల్వ పరిస్థితి ప్రస్తుతం అత్యంత ఆందోళ నకరంగా మారింది. ఉన్న నీటి నిల్వ ఏటా వర్షాకా లంలోనూ, ఆ తర్వాత కూడా ఉప్పొంగి ప్రవహిం చాల్సిన మత్తడి... ఈ ఏడాది పూర్తిగా అడుగంటి పోవడం తీవ్ర కలవరం రేపుతోంది. సాధారణంగా ఈ ప్రాంత భూములకు జీవనాడిగా ఉండే ఈ మత్తడి, నిత్యం జలకళతో కళకళలాడేది. కానీ, ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా మత్తడి పూర్తిగా వెలవెలబోతోంది. యాసంగి పంటల మాట ఎలా ఉన్నా, రాబోయే రోజుల్లో గ్రామాల్లో తీవ్ర తాగునీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది. భూగర్భ జలాలు వేగంగా పడిపోతు ండటంతో, మను షుల తాగునీటి అవసరాలకు కూడా నీరు దొరుకుతుందో లేదోనన్న భయం ప్రజలను వెంటాడు తోంది. కాల ంతో సంబంధం లేకుండా ప్రవహించా ల్సిన వాగు ఇలా ఎండిపోవడం పట్ల స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి తీవ్రత పెరగక ముందే తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుం డా ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పం దించి తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతు న్నారు. మొగుళ్ళపల్లి పెద్దవాగుకు ఎగువున ఉన్న నాగారం చెరువు వద్ద దేవాదుల ఎత్తిపోతల పథకం (లిఫ్ట్ ఇరిగేషన్) అందుబాటులో ఉంది. వాగు పూర్తిగా ఎండిపోయే ముందే ఇక్కడి నుంచి నీటిని విడుదల చేస్తే మత్తడి నిండుకుండలా మారుతుందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. దీనివల్ల బోర్లు ఎండిపోకుండా, భూగర్భ జలాలు అడుగంటకుండా ఉంటాయని, తద్వారా రెండు మండలాల ప్రజలకు నిరంతరం తాగునీటి ఇబ్బందులు తొలగిపోతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సమస్య తీవ్రతను గుర్తించి అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.


ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా మార్కెల్లి ప్రకాష్ పటేల్ నియామకం



-నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ నియామక పత్రం అందజేత...

పోతంగల్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 22.

పోతంగల్ గ్రామానికి చెందిన మార్కెల్లి ప్రకాష్ పటేల్ కు ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షునీగా ఎన్నికైన ందుకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అభినందనలు తెలుపుతూ, నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ పటే



ల్ మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ తన పై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టి పార్టీ ఎదుగుదలకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. నియోజకవ ర్గంలోని నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను



ప్రజలందరికీ అందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె రంగారెడ్డి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు బొబ్బిలి వేణు గోపాల్ నియోజకవర్గ ఇన్చార్జి భరత్ రెడ్డి, జిల్లా పదాధికారులు, నాయకులు, వివిధ మండలాధ్యక్షులు మోర్చాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు



-పూల మాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ -22, తెలంగాణ పత్రిక.

పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల



సముదాయంలో వేడుకలు నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి.. ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన అందించిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కోదాడ బస్టాండ్ ఎదుట ప్రైవేటు వాహనాల ఇష్టారాజ్యం!

-నిబంధనలు బేఖాతర్.. అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు

-పండుగ రద్దీని ఆసరాగా చేసుకుని ప్రయాణికుల ఎక్కింపు.. ట్రాఫిక్‌కు అంతరాయం

-ఎదురుగానే పోలీస్ స్టేషన్.. అయినా ఆగని ప్రైవేటు వాహనాల హల్‌చల్!

సూర్యాపేట । అక్టోబర్ 22 । తెలంగాణ పత్రిక ।

జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్

కోదాడ: సూర్యాపేట జిల్లాలోని కోదాడ ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ప్రైవేటు వాహనాల ఇష్టారాజ్యం కొనసాగుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలను పట్టించుకోకుండా బస్టాండ్ ముందు రహదారిపైనే వాహనాలను నిలిపి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నా సంబంధిత అధికారులు పట్టించు కోవడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. పండుగ వేళ ప్రయాణికుల రద్దీ పెరగడంతో ఈ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారిందని వారు వాపోతున్నారు.

పండుగ రద్దీని ఆసరాగా చేసుకుని..

పండుగ సీజన్‌లో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య పెరగడంతో ప్రైవేటు వాహనదారులు బస్టాండ్ ఎదుటే వాహనాలను నిలిపి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రహదారిపైనే వాహనాలను నిలపడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటమే కాకుండా, ఆర్టీసీ బస్సుల రాకపోకలకు, పాదచారుల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రయాణికుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారా అనే అంశంపై కూడా అధికారులు తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు.

ఎదురుగానే పోలీస్ స్టేషన్.. చర్యలు ఎక్కడ?

ఆర్టీసీ బస్టాండ్‌కు ఎదురుగానే పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ ప్రైవేటు వాహనాల నిలుపుదల కొనసాగు తుండటంపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. పోలీస్ స్టేషన్‌కు సమీపంలోనే పరిస్థితి ఇలా ఉంటే వాహనాల నియంత్రణపై అధికారులు ఎంతవరకు దృష్టి సారిస్తున్నారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు పోలీసు, ఆర్టీసీ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.



నిబంధనలు అమలు చేయాలి..

బస్టాండ్ ఎదుట రహదారిపై ప్రైవేటు వాహనాల నిలుపుదలను నియంత్రించి, ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రాధాన్యమిస్తూ సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు ఆశిస్తున్నారు. కోదాడ బస్టాండ్ ఎదుట నెలకొన్న ఈ పరిస్థితిని అధికారులు ఎప్పుడు చక్కదిద్దుతారో వేచి చూడాలి.

శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

-ఆలయ అభివృద్ధికి సమిష్టి కృషి చేస్తాం.. నూతన కమిటీ సభ్యుల వెల్లడి



మంగపేట, అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక):

మంగపేట మండలంలోని తిమ్మంపేట ఆవాస ప్రాంతమైన బీసీ కాలనీలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణతో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.

నూతన కార్యవర్గం వివరాలు:

గౌరవ అధ్యక్షులుగా గుండు నర్సయ్య, బసరికాని హరికృష్ణ, అధ్యక్షులుగా చిటమట రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా రెడ్డి పవన్, కార్యదర్శిగా బొలుగొద్దు సందీప్, ప్రధాన కార్యదర్శిగా ముక్కెర రాజు, కోశాధికారిగా బోగా భగత్, ప్రచార కార్యదర్శిగా మల్యాల కమలాకర్ ఎన్నికయ్యారు.ఎగౌరవ సలహాదారులుగా కొండా ముసలయ్య, లొటపెట్టల బిక్షపతి, అమిలి చంద్రంలను, కార్యవర్గ సభ్యులుగా ముక్కెర రజినీకాంత్, కోటి రామ్, పూజారి ప్రసాద్, కేక్కం జగదీశ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామ ప్రజలు, భక్తుల సహకారంతో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఆలయంలో భక్తి కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహిస్తూ, ఆలయ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుక

-విగ్రహానికి పూలమాలలు వేసిన ఆదివాసీ నాయకులు..

-షెడ్యూల్ చట్టాలను అమలు చేయాలి..

-ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఆదివాసీ సంఘాల నాయకులు



వెంకటాపురం. (నూగురు) అక్టోబర్ 22 : తెలంగాణ పత్రిక ::



ఆదివాసీల ఆరాధ్య దైవం నిజాం నిరంకుశ విధానాలను ఎదిరించి పోరాడి అమరుడైన కొమరం భీమ్ జయంతి వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కొమరం భీమ్ విగ్రహానికి నాయకులు పూనెం సాయి, కొర్స నర్సింహా మూర్తి, వాసం నాగరాజు, పర్షిక సతీష్, పూనెం ప్రతాప్ పూలమాలలు వేసినారు. కొమరం భీమ్ భూమి, నీరు, అడవి ల పైన ఆదివాసీలకు హక్కులు కల్పించాలని నిజాం ప్రభుత్వం తో అలుపెరుగని పోరాటం చేసినట్టు నాయకులు తెలిపారు. కొమరం భీమ్ పోరాటం వల్లనే నేడు ఆదివాసీల కు చట్టభద్ధమైన హక్కులు లభించాయని అన్నారు. నేడు ఆ చట్టాలు అమల్లో పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నట్టు వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొమరం ఆశయ సాధనకు ఆదివాసీలు పాలక ప్రభుత్వాల పైన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల పైన అణచివేత విధానాలు అమలు చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిజాం విధానాల ను అనుసరిస్తున్నట్టు పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు కొమరం ఆశయాలను సాధిద్దాం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు కుంజ మహేష్ కంతి విజయ్ , వాసం నారాయణ, కంతి శంకర్, ప్రశాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు..

గోకారం--ఎర్రవల్లి గ్రామాల మధ్య సరిహద్దుల సర్వే



తెలంగాణ పత్రిక చారకొండ అక్టోబర్ 22:

గోకారం గ్రామంలో భూ రీ-సర్వే--2026 ప్రక్రియలో భాగంగా గ్రామ సరిహద్దుల సర్వే ప్రారంభమైంది. ఇందులో భాగంగా గురువారం రోజున గోకారం--ఎర్రవల్లి గ్రామాల మధ్య సరిహద్దుల నిర్ధారణ కోసం సర్వే నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గోకారం గ్రామ రైతులు, ముఖ్యంగా గోకారం--ఎర్రవల్లి గ్రామాల శివారు ప్రాంతాల్లో భూములు కలిగి ఉన్న రైతులు సర్వే బృందానికి సహకరించాలని అధికారులు కోరారు.సర్వే సమయంలో సంబంధిత రైతులు అందుబాటులో ఉండి, గ్రామ సరిహద్దుల నిర్ధారణ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు సహకరించాలని సూచించారు. రైతులందరూ సర్వే బృందానికి అవసరమైన సమాచారం అందించి, సరిహద్దుల సర్వే విజయవంతంగా పూర్తయ్యేందుకు తోడ్పడాలని కోరారు. ఆర్ ఐ సుజాత,మండల సర్వేలు అనూష, జిపిఓ ఆంజనేయులు, మరియు లైసెన్స్ సర్వేయర్స్ పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

ప్రయాణికుల సౌకర్యార్థం సిమెంట్ బెంచీల ఏర్పాటు

ఇల్లంతకుంట అక్టోబర్ 22 తెలంగాణ పత్రిక



మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో దాతలు ప్రయాణికుల సౌకర్యార్థం సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు.రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన గడ్డమీది రాజ నర్సు, ఆగవ్వల కుమారులు గడ్డమీది మల్లయ్య, రాములు, అంజయ్య, నారాయణలు తమ తాత, నానమ్మల జ్ఞాపకార్థం రూ. 35 వేలతో వది సిమెంట్ బెంచీలను కొనుగోలు చేశారు. వాటిని రహీంఖాన్ పేట గ్రామ బస్టాండ్ వద్ద, ఎర్రనర్సింహులపల్లి బస్టాండ్ వద్ద ఏర్పాటు చేశారు.వారి సేవా కార్యక్రమాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది వెంకటేశం, శ్రీనివాస్, శ్రీకాంత్, వెంకటేశం, గౌతమ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా బైపాస్ రోడ్డు నిర్మాణం.. వాహనదారుల ఇబ్బందులు

ఇల్లంతకుంట అక్టోబర్ 22 తెలంగాణ పత్రిక



మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచి పోవడంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు నిర్మాణం సగం వరకే చేపట్టి మిగతా పనులను పూర్తి చేయలేదు. దీంతో దుకాణాల ముందు వాహనాలు పార్కింగ్ చేసినప్పుడు ఆర్టీసీ బస్సులు వెళ్లేందుకు ఇబ్బందిగా మారుతోంది. అలాగే రోడ్డుపై మట్టి తీయకపోవడంతో వాహనాలు వెళు_న్నప్పుడు విపరీతంగా దుమ్ము లేస్తోంది.ఇప్పటికైనా గ్రామ సర్పంచ్ స్పందించి అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను పూర్తి చేయాలని, దుమ్ము లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

భక్తి ప్రపత్తులతో దుర్గామాత చీరలు, కలశాల వేలం

-నీరుకుళ్లలో శరన్నవరాత్రి ముగింపు వేడుకలు.. వేలంలో భక్తుల విశేష స్పందన



ఆత్మకూరు అక్టోబర్ 22, (తెలంగాణ పత్రిక):



ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో నిర్వహించిన దుర్గామాత శరన్న వరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ఉత్సవాల చివరి రోజు అమ్మవారికి భక్తితో సమర్పించిన చీరలు, పూజల్లో పవిత్రంగా వినియోగించిన కలశాల వేలం నిర్వహించగా భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. అమ్మవారి అనుగ్రహం పొందాలనే భక్తిభావంతో భక్తులు వేలంలో ఉత్సాహంగా పాల్గొన్నారని మండప నిర్వాహకులు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఈ సందర్భంగా భక్తులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు సలేంద్ర వినోదాచార్య కొండబత్తుల శ్రీధర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కేటీఆర్ ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన గంభీరావుపేట బిఆర్ఎస్ నాయకులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 22

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ని గంభీరావుపేట మండల బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి (దసరా) శుభాకాంక్షలు తెలియజేశారు కేటీఆర్ ని కలిసిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్, పిట్ల బాబు, చేరాల నిఖిల్ గౌడ్ తదితరులు ఉన్నారు

రాజన్న సిరిసిల్ల జిల్లా సమగ్ర ప్రగతిపథంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ పాలనా ముద్ర ఏడాది కాలం పూర్తి!







రాజన్న సిరిసిల్ల, అక్టోబర్,22, తెలంగాణ పత్రిక.

ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనే ధ్యేయంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గారి ప్రత్యేక ప్రగతి ప్రస్థానం. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం: జిల్లాలో శరవేగంగా 3,000కు పైగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి. లబ్ధిదారులకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి పనుల వేగవంతం. విద్యా రంగంలో సంస్కరణలు.కేజీబీవీలు, ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో నిరంతర ఆకస్మిక తనిఖీలు.విద్యార్థులకు కామన్ డైట్ మెనూ అమలు, నాణ్యమైన పాత్రలు, డీప్ ఫ్రీజర్లు, శానిటరీ ఇన్సినిరేటర్ల ఏర్పాటు.గంభీరావుపేట పాఠశాలలో కోతుల నివారణకు సోలార్ ఫెన్సింగ్, భద్రతకు సీసీ కెమెరాల ఏర్పాటు.మహిళా – శిశు సంక్షేమం: జిల్లాలోని 586 అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి చర్యలు; అసంపూర్తిగా ఉన్న 48 భవనాల నిర్మాణాలు పూర్తి.పోషకాహార లోపం నివార ణకు “ప్రతి మంగళవారం 10 నిమిషాలు” వినూత్న కార్యక్రమం అమలు. దివ్యాంగులకు రూ.83 లక్షల విలువైన పరికరాలు, బ్యాటరీ సైకిళ్ల పంపిణీ. వ్యవసా యం – ప్రత్యామ్నాయ పంటలు:ఎల్ నినో ప్రభావం అధిగమించేందుకు వరికి బదులు ప్రత్యా మ్నాయ పంటల ప్రోత్సాహం.జిల్లాలో రికార్డు స్థాయి లో 700 ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగు విస్తరణ; సన్న వడ్ల సాగుకు ఊతం. వేములవాడ, రుద్రంగి, ఇల్లంతకుంటల్లో నూతన ధాన్యం నిల్వ గోదాముల నిర్మాణానికి శ్రీకారం.వైద్యం – ప్రజారోగ్యం:ప్రభుత్వ ఆసుపత్రుల్లో 95% గర్భిణుల నమోదు, 100% వ్యాక్సినేషన్ పూర్తి; 3,344 ప్రసవాలు.సీజనల్ వ్యాధుల నియంత్రణకు వారానికి రెండు రోజులు (మంగళ, శుక్రవారాల్లో) “డ్రై డే” పక్కాగా అమలు.421 మంది టీబీ రోగులకు పోషకాహార కిట్ల పంపిణీ.వేములవాడ ఆలయ విస్తరణ – పర్యాటకం:వీటీఏడీఏ ఆధ్వర్యంలో వేముల వాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, బద్ది పోచమ్మ ఆలయం, 80 ఫీట్ల రోడ్డు పనుల నిరంతర పర్యవేక్షణ.గుడి చెరువు బండ్ పార్క్ సుందరీకరణ, నాంపల్లి గుట్టపై యుద్ధ విమానం ఏర్పాటు, రగుడు జంక్షన్ వద్ద చేనేత వైభవాన్ని చాటే శిల్పాల ఏర్పాటు.పాలనా దక్షత -- జాతీయ గుర్తింపు:ఉపాధి హామీ పథకం అమలులో రాష్ట్రంలోనే జిల్లాకు అగ్రస్థానం (ఒక్కో జీపీ నుంచి సగటున 45 మంది కూలీల హాజరు). సమర్థవంతమైన ఎన్నికల నిర్వహణ కు గాను గవర్నర్ చేతుల మీదుగా “బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు” స్వీకారం.ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తూ, జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తున్న జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కి అభినందనలు.

జల్లాపల్లి ఆభాదిలో ఐకెపి భవనం ప్రారంభోత్సవం

-ఘనంగా 4వ.

-శ్రీ జగదాంబ మాత,సేవాలాల్ మహారాజ్ మందిరం వార్షికోత్సవం.

-ముఖ్య అతిథులుగా పాల్గొన్న పోచారం,కాసుల..

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 22.





మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధి కి ఐకేపీ భవనం వేదిక కావాలని తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రియల్ చైర్మన్ కాసుల బాలరాజు స్పష్టం చేశారు. గురువారం నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలం జల్లాపల్లి ఆభాది గ్రామంలో శ్రీ జగదాంబ మాత సేవాలాల్ మహారాజ్ మందిర 4వ. వార్షికోత్సవం, 10లక్షల వ్యయంతో నిర్మించిన ఐకేపీ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి,కాసుల బాలరాజు ముఖ్య అతిథులుగా హాజరై భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన భవనంలో డ్వాక్రా మహిళలతో పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాసుల బాలరాజు మాట్లాడుతూ... మహిళా సాధికారత, స్వయం ఉపాధి అవకాశాలు,స్వల్పకాలిక పరిశ్రమల స్థాపన పై వారు వివరించారు.మహిళా సంఘాలకు సమకూరిన నిధులను లాభదాయకమైన కార్యకలాపాలకు వినియోగిం చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారు సూచించారు. అనంతరం శ్రీ జగదాంబ మాత సేవాలాల్ మహారాజ్ మంది ర 4వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో పోచారం, కాసుల ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు పోచారం శ్రీనివాస్ రెడ్డి గ్రామానికి, ఈ ప్రాంత రైతులకు చేసిన సేవలను కొనియాడారు.ఈ సభలో పోచారం శ్రీనివాస్ రెడ్డి,కాసుల బాలరాజు మాట్లాడుతూ. నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూములను ఈ ప్రాంత రైతులకు ఏ విధంగా అందజేయడం జరిగిందో వివరించారు. గత 13 ఏళ్లలో గ్రామానికి కోట్లాది రూపాయల నిధులు కేటాయించా మని తెలిపారు.గ్రామంలో డ్రైనేజీ నిర్మాణానికి రూ.35 లక్షలు మంజూరు చేస్తామని.ఖబరస్థాన్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని చెప్పారు.ఫంక్షన్ హాల్ ఏర్పాటుకు రూ.25 లక్షలు కేటాయిస్తామని,ముదిరా జ్ కులస్తుల పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.నియోజక వర్గ ప్రజలం దరూ తన కుటుంబ సభ్యులేనని,నియోజక వర్గంలో ఇల్లు లేని వారు ఉండకూడదన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు.బాన్సువాడ నియోజకవర్గంలో 11 వేల ఇళ్లను నిర్మించినట్లు తెలిపారు.సేవాలాల్ మహారాజ్ ఆశీర్వాదంతో 22 వేల కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయించుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి రైతు పొలంలోని ప్రతి గుంటకు నీరు అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నా మని చెప్పారు. వైద్య రంగంలో కోటగిరిలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. బాన్సువాడ నియోజక వర్గాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. రూ.200 కోట్ల వ్యయంతో పీఎస్ఆర్ నగర్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం జరుగుతోందని. ఇందులో ఐదో తరగతి నుంచి అన్ని వర్గాల విద్యార్థులకు ఉచిత విద్య అందించనున్నట్లు వెల్లడించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపట్ట నున్నట్లు తెలిపారు.ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రజలు, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,సబ్సిడీ గ్యాస్,సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు.రాష్ట్రంలో 3 కోట్ల 45 లక్షల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బర్మవత్ వివేక్,ఉప సర్పంచ్ మొహమ్మద్ ఖాజా గౌసిద్దీన్, పోతంగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పుప్పాల శంకర్,జల్లాపల్లి ఆభాది కాంగ్రెస్ అధ్యక్షుడు ధనరాజ్, ఉపాధ్యక్షుడు ఎం.డీ.మతీన్, పోతంగల్ మండల సర్పంచుల ఫోరం కన్వీనర్ సింధె షాజీ పాటిల్, కోటగిరి మండల సర్పంచుల ఫోరం కన్వీనర్ బర్ల మధుకర్, ఏఎంసీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు, జల్లాపల్లి తాండ సర్పంచ్ ధారావత్ రాజు,జల్లాపల్లి ఫారం సర్పంచ్ షేక్ దస్తగిరి,జల్లాపల్లి ఓల్డ్ విలేజ్ సర్పంచ్ సుంకు లతారవి, మాజీ ఎంపీపీ గంధపు పవన్,మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు సిరాజ్,మాజీ మండల అధ్యక్షుడు ఏజాజ్,మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు ఇస్మా యిల్,తాండ నాయక్ దేవిసింగ్, కారోభార్ భోజిరాం, ఎంపీడీ వో చందర్ నాయక్, పీఆర్ఏఈ సాయిలు,హౌసింగ్ ఏఈ ఆర్.ఆదర్శ్ గౌడ్,ఏపీఎం భాస్కర్, విద్యుత్ ఏఈ రాజేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి డి. వినోద్,జీపీఓ సాయిలు నాయకులు సాదిక్, వోలివుద్దీన్, శేషారావు, దేవిసింగ్, హనుమంతరావు పటేల్, సోషల్ మీడియా కన్వీనర్ మొహమ్మద్ ఖాన్, షేక్ జలీల్,ఆదిల్, హైమద్, ఇస్మాయిల్, వహీద్, గ్రామ పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమం ప్రారంభం





- 14 రోజుల పాటు ఇంటింటి సర్వే.. ప్రారంభ దశలోనే వ్యాధి గుర్తింపునకు చర్యలు

అత్మకూర్, అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక):

జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం డీఎంహెచ్ఓ డాక్టర్ ఎ. అప్పయ్య ఆధ్వర్యంలో 14 రోజుల ఇంటింటి కుష్ఠు వ్యాధి అవగాహన, నిర్ధారణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ శరీరంపై స్పర్శ లేని తెల్లని లేదా ఎర్రని మచ్చలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రారంభ దశలో వ్యాధిని గుర్తించి, క్రమం తప్పకుండా మందులు వాడితే పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ఇంటింటి సర్వే ద్వారా వ్యాధిగ్రస్తులను గుర్తించి, ప్రజల్లో అవగాహన కల్పించడమే కార్యక్రమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ మదన్ మోహన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె. స్పందన, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్ లో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

-పాల్గొన్న జిల్లా ఇన్ ఛార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్.

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక)



కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం బహుజన సంక్షేమ పోరాట వీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా ఇన్ ఛార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్ పాల్గొన్నారు. ముందుగా అధికారులు, ముదిరాజ్ సంఘ నాయకులతో కలిసి పండుగ సాయన్న చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బహుజనుల అణిచివేతపై ఆనాటి కాలంలో దొరలు, భూస్వాములు, నిజాం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పండుగ సాయన్న గొప్ప పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఆయనను మనమంతా స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం తొలిసారిగా పండుగ సాయన్న జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. ఇలాంటి మహనీయుల జీవిత విశేషాలు నేటి తరానికి తెలియ జేయాల్సిన అవసరం ఎంతగానో ఉందని తెలిపారు. పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ, నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లలో, ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న అని కొనియాడారు. తెలంగాణ రాబిన్ హుడ్ గా సుపరిచితుడైన సాయన్న ప్రజలను దోచుకుంటున్న దొరలు, దేశముఖ్‌లు, అధికారులు, సంపన్నుల ఆస్తులను తీసుకొని పేదలకు పంచిపెట్టాడని తెలిపారు. నాటి నిరంకుశ నిజాం అధికారులను ప్రశ్నించి, వారిని ఎదిరించి బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నించాడని వివరించారు. పండుగ సాయన్న జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ జయంతి వేడుకలలో బిసి సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఉపాధి కల్పన శాఖ అధికారి విజయలక్ష్మి, కార్మిక శాఖ అధికారి రాజలింగం, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ముదిరాజ్ కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భైంసాలో పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసిన దుర్గామాత నిమజ్జనోత్సవాలు

-క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక)





ముధోల్‌లోనూ నిమజ్జన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, భద్రతా చర్యలను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ భైంసా పట్టణంలో దుర్గామాత నిమజ్జనోత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. భక్తులు, ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ 300 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల స్వయంగా భైంసాలో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని, శోభాయాత్ర మార్గాలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, నిమజ్జన ప్రదేశాల్లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించి పర్యవేక్షించారు. భైంసా పట్టణాన్ని నాలుగు సెక్టర్లుగా విభజించి పంజేసా మసీదు, పురాణ బజార్, బ్రాహ్మణ గల్లి, బట్టి గల్లి, కిసాన్ గల్లి, పిపిరి కాలనీ, కుబేర రద్దా, పంజేసా చౌక్ తదితర ప్రాంతాల్లో పోలీసులను నియమించారు. ట్రాఫిక్ నియంత్రణ, పుషింగ్ పార్టీలు, రూఫ్‌టాప్ బందోబస్తు, బైక్ పెట్రోలింగ్, స్టాటిక్ బందోబస్తు వంటి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. భైంసాతో పాటు ముధోల్ పట్టణంలోనూ జిల్లా ఎస్పీ స్వయంగా పర్యటించి దుర్గామాత నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి, భద్రతా చర్యలను పర్యవేక్షించారు. రెండు పట్టణాల్లోనూ నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి. బందోబస్తులో సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన భక్తులు, మండపాల నిర్వాహకులు, ప్రజలకు నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమాల్లో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ చేపట్టాలి

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

-త్రాగునీటికి ప్రథమ ప్రాధాన్యత వచ్చే ఎనిమిది నెలల నీటి అవసరాలకు ఇప్పటి నుంచే ప్రణాళిక

-యాసంగిలో వరి సాగును ప్రోత్సహించవద్దు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలి

-ప్రస్తుత ఖరీఫ్ పంటలను కాపాడేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలి

-భూగర్భ జలాల పరిరక్షణ కూరగాయల సాగు పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి

-మిషన్ భగీరథ ద్వారా వచ్చే జూన్ వరకు తాగునీటి సమస్య తలెత్తకుండ చూడాలి

జగిత్యాల, అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక):





ఎల్‌నినో ప్రభావం వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వచ్చే ఎనిమిది నెలల నీటి అవసరాలకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దైవ కృపతో జగిత్యాల జిల్లాలో తక్కువ నష్టాలతో 2026 ఖరీఫ్ సీజన్‌ను పూర్తి చేసుకునే పరిస్థితి ఉందని ఇతర జిల్లాలతో పోలిస్తే మన జిల్లాలో వర్షపాతం లోటు కూడ తక్కువగా ఉందని మంత్రి పేర్కొన్నారు. అయితే రానున్న ఎనిమిది నెలల్లో వర్షం పడకపోవచ్చనే పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్ఆర్ఎస్పీ) చెరువులు ఇతర నీటి వనరుల్లో అందుబాటులో ఉన్న నీటిని ప్రధానంగా త్రాగునీటి అవసరాల కోసం కాపాడుకోవాలని సూచించారు. దక్షిణ తెలంగాణలోని నల్గొండ ఖమ్మం మహబూబ్‌నగర్ వంటి జిల్లాల్లో పరిస్థితులు మరింత సమస్యాత్మకంగా ఉన్నాయని జగిత్యాల జిల్లాలోనూ నీటి వినియోగంపై ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ పంటలను సాధ్యమైనంత వరకు కాపాడేందుకు మండల స్థాయి అధికారులు వ్యవసాయ అధికారులు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. అవసరమైతే పొరుగు రైతుల బోర్ల నుంచి నీటిని అందించే అవకాశాలను పరిశీలించి రైతుల మధ్య సమన్వయం కల్పించాలని అన్నారు. రైతుల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని రైతులు ఎదుర్కొనే సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని అన్నారు. యాసంగి పంటల ప్రణాళిక ప్రస్తుత నీటి లభ్యతకు అనుగుణంగా పూర్తిగా సమీక్షించాలని మంత్రి ఆదేశించారు. ఎస్ఆర్ఎస్పీ నుంచి యాసంగి పంటలకు నీరు విడుదల చేసే అవకాశం లేదని స్పష్టం చేస్తూ బోరు నీరు అందుబాటులో ఉన్నా వరి సాగుకు వెళ్లవద్దని రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నీటి కొరత ఏర్పడితే పంటలను చివరి వరకు కాపాడటం కష్టమవుతుందని అందువల్ల తక్కువ నీటితో తక్కువ కాలంలో చేతికొచ్చే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి మండలంలో అధికారులు రైతులతో సమావేశాలు నిర్వహించి గ్రామాల వారీగా యాసంగి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని మంత్రి తెలిపారు. త్రాగునీరు పశువుల నీటి అవసరాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని రాబోయే రోజుల్లో పెరిగే డిమాండ్‌కు అనుగుణంగా నీటి వనరులు నీటి నిల్వలు భూగర్భ జలాల పరిస్థితిని మండలాల వారీగా అంచనా వేసి ప్రణాళికలను సవరించాలని ఆదేశించారు. స్ప్రింక్లర్ల కోసం రైతుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు వివరాలతో నివేదిక సమర్పించాలని ఈ అంశాన్ని ప్రభుత్వంతో పాటు సంబంధిత మంత్రితో చర్చించి అవసరమైన చర్యలు తీసుకునేలా చూస్తామని తెలిపారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలను కాపాడేందుకు అవసరమైన చోట నీటి సరఫరాపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆఖేపల్లి ఆయకట్టు రైతుల ప్రస్తుత పంటలను రక్షించేందుకు ఒకసారి నీటిని విడుదల చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు.

ఉద్యాన పంటలు కూరగాయల సాగును పెంచాలి:

ఉద్యాన పంటల సాగును విస్తరించేందుకు రైతులను ప్రోత్సహించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. కూరగాయలు ఇతర ఉద్యాన పంటల సాగు ద్వారా రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోతుల సమస్య ఉన్న ప్రాంతాల్లో సౌర విద్యుత్‌తో పని చేసే ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకునే అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. సౌర ఫెన్సింగ్‌కు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తున్న విషయాన్ని రైతులకు వివరించాలని సూచించారు. ఆయిల్‌పామ్ కూరగాయల సాగును కూడా ప్రోత్సహించాలని ఆదేశించారు.

పశువులకు మేత నీటి సదుపాయాలు:

జిల్లాలో 2.49 లక్షల పశు యూనిట్లు ఉన్నాయని 180 రోజుల అవసరాలకు 2.242 లక్షల మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అవసరమవుతుందని కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం 3.821 లక్షల మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అందుబాటులో ఉండటంతో 1.579 లక్షల మెట్రిక్ టన్నుల మిగులు ఉందన్నారు. పశువుల నీటి తొట్లు 455 ఉండగా 250 మాత్రమే పని చేస్తున్నాయని 205 తొట్లకు మరమ్మతులు అవసరమని తెలిపారు. అదనంగా 105 కొత్త నీటి తొట్లు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ:

ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అధికారులు యాసంగి సాగు ప్రణాళికను రూపొందించాలని అన్నారు. వ్యవసాయ శాఖ ఇప్పటికే యాసంగిలో రెండు లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యాన్ని ప్రతిపాదించిందని ప్రస్తుత పరిస్థితుల్లో ఆ లక్ష్యాన్ని ఎలా సాధిస్తారో సమీక్షించుకోవాలని సూచించారు. చెరువులు ఎండిపోతున్నాయని భూగర్భ జలాలు తగ్గుతున్నాయని ఎస్ఆర్ఎస్పీ నుంచి నీటి విడుదల ఉండదని పేర్కొంటూ ఈ పరిస్థితుల్లో వరి సాగును ప్రోత్సహించకూడదని స్పష్టం చేశారు. యాసంగిలో కనీసం 10 ఎకరాల్లో కూడా వరి సాగును ప్రోత్సహించకుండా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు తహసీల్దార్లు వ్యవసాయ ఏఓలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

చారకొండలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

-అమ్మవారి లడ్డూ రూ.50 వేలతో కైవసం..

-ధనమాలలకు రూ.29 వేల వేలంపాట



తెలంగాణ పత్రిక చారకొండ అక్టోబర్ 22



చారకొండ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ (జడ్పీహెచ్ఎస్) పాఠశాల మైదానంలో నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఈసారి కూడా అంగరంగ వైభవంగా జరిగాయి. ఆడపడుచులు పెద్ద ఎత్తున బతుకమ్మలతో పాల్గొనగా, యువత ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్నారు.ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి పూజలు అందుకున్న లడ్డూలు, చీరలు, ధనమాలలకు నిర్వహించిన వేలంపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు పోటాపోటీగా వేలంపాటల్లో పాల్గొనడంతో పెద్ద మొత్తంలో వేలం పలికాయి.రూ.50 వేలతో అమ్మవారి లడ్డూ కైవసం చారకొండలోనే అత్యధిక మొత్తంగా అమ్మవారి ప్రధాన లడ్డూను తిమ్మిశెట్టి విక్రమ్ రూ.50,000లకు వేలంపాటలో కైవసం చేసుకున్నారు. అలాగే చిన్న లడ్డూను చెల్లమల్ల మురళి రూ.10,000 లకు దక్కించుకున్నారు.రూ.29 వేలతో ధనమాలలు సొంతం అమ్మవారికి పూజలు అందించిన ధనమాలలను జెల్ల సత్తయ్య వారసులు రూ.29,000లకు వేలంపాటలో కైవసం చేసుకున్నారు. అదేవిధంగా చీరలను వేలంపాటలో దక్కించు కున్న భక్తులు వాటిని శివసత్తువులకు బహుమతిగా అందజేశారు.భక్తుల భాగస్వామ్యం, మహిళల బతుకమ్మ సందడి, యువత ఉత్సాహంతో చారకొండలో దేవి నవరాత్రి ఉత్సవాలు పండుగ వాతావరణంలో ఘనంగా ముగిశాయి. అమ్మవారి వేలంపాటల్లో భక్తులు ఉత్సాహంగా పాల్గొనడం ఉత్సవాలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది.

23 రైతులకు 17 లక్షల స్వల్పకాలిక రుణాల అందజేత

-దోమకొండ సింగిల్ విండో చైర్మన్ అనంత రెడ్డి




కామారెడ్డి, అక్టోబర్ 22,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ సింగిల్ విండో పరిధిలోని 23 మంది నూతన రైతులకు 17 లక్షల స్వల్ప కాలిక రుణాలను సింగల్ విండో చైర్మన్ చంద్రయ్య గారి అనంతరెడ్డి అందజేశారు.. సింగల్ విండో పరిధిలోని నూతన రైతులకు స్వల్పకాలిక రుణాలను అందించినట్లు ఆయన వివరించారు. ఎవరికైనా రైతులకు పెట్టుబడి సాయం కింద ఋణం కావాలనుకున్నవారు కర్షక మిత్ర లోన్ ద్వారా ఎకరానికి రెండున్నర లక్షల రూపాయలు పొందవచ్చని చైర్మన్ అనంతరెడ్డి వివరించారు.రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సహకారంతో సింగిల్ విండోను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని చైర్మన్ అనంతరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సీతారామరాజు డైరెక్టర్ రాములు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి.. విండో కార్యదర్శి నవీన్ తో పాటు సిబ్బంది రైతులు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు..

దమ్మన్నపేటలో కరెంట్ లేక ఎండి పోతున్న వరి పంటలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 22



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామ శివారులో కరెంటు లేక వరి పంటలు ఎండిపోతుంటే విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదంటూ గురువారం రోజున రైతులు పంట చేనులో నిలబడి నిరసన వ్యక్తం చేశారు లో వోల్టేజ్ సమస్య తో ఒక్క ట్రాన్స్ఫార్మర్ పరిధిలోనే 15 ఎకరాల వరి పంట ఎండిపోయాయంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు కొత్త ట్రాన్స్ ఫార్మర్ వచ్చి పది రోజులు గడిచిన అధికారులు కనెక్షన్ ఇవ్వకుండా వచ్చిన పరికరాలు ఎక్కడివి అక్కడే పడవేసి ఉంచారు వోల్టేజ్ తో వారానికి ఒక తడి చొప్పున వరికి నీటిని అందిస్తున్నామంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ట్రాన్స్ఫార్మర్ పరిధిలో శనిగరపు లింగం అనే రైతు 5 ఎకరాలు వరి నాటు వేయగా అందులో 3 ఎకరాలు పూర్తిగా ఎండిపోయింది అంటూ ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు కొత్త ట్రాన్స్ ఫార్మర్ కు కనెక్షన్ అందించి వరి పంటకు నీరు అందించాలని కోరుతున్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

ట్యాంక్‌బండ్‌పై మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

-బీసీలకు రాజ్యాధికారంలో వాటా కల్పించరా?
-కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో బీసీలకు 50 శాతం అవకాశం కల్పించాలి
-గవర్నర్ కోటాలో భర్తీ చేసే నామినేటెడ్ ఎమ్మెల్సీ పదవుల్లో ఇద్దరు బీసీలకు అవకాశం కల్పించాలి
-బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 22:(తెలంగాణ పత్రిక):-



తెలంగాణ రాష్ట్రంలో మహనీయుల విగ్రహాలను ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయడం ద్వారా వారి సేవలను స్మరించుకోవడం అభినందనీయమని, అయితే బీసీలకు రాజకీయ అధికారంలో తగిన ప్రాతినిధ్యం కల్పించిన ప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో గణనీయమైన వాటా కలిగిన బీసీలకు రాజకీయ పదవుల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలకు కేవలం మహనీయుల విగ్రహాలు, జయంతి ఉత్సవాలకే పరిమితం కాకుండా, పాలనలోనూ నిర్ణయాధికారంలోనూ సముచితమైన భాగస్వామ్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో 50 శాతం బీసీలకు కేటాయించాలి. బీసీల జనాభా దామాషా, సామాజిక న్యాయం ప్రాతిపదికన నామినేటెడ్ పదవుల్లో తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. ముఖ్యంగా త్వరలో భర్తీ చేయనున్న గవర్నర్ కోటా నామినేటెడ్ ఎమ్మెల్సీ పదవుల్లో ఇద్దరు బీసీ నాయకులకు అవకాశం కల్పించి, బీసీల రాజకీయ ప్రాతినిధ్యానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పేద కుటుంబాల సొంతింటి కలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అండ

-గుబ్బడి ఫతేపూర్‌లో నూతన గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(తెలంగాణ పత్రిక)





పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నవాబుపేట మండలం గుబ్బడి ఫతేపూర్ గ్రామంలో నిర్మించిన నూతన గృహాన్ని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య గురువారం ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులను అభినందించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి భద్రతను, ఆత్మగౌరవాన్ని అందిస్తుందని, నూతన గృహంలో లబ్ధిదారుల కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవంతో లబ్ధిదారుల కుటుంబంలో ఆనందం నెలకొంది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సేవా దృక్పథానికి ప్రతీకగా పిట్లం ప్రభుత్వ ఆసుపత్రికి రిఫ్రిజిరేటర్ విరాళం

-రాజ్ కుమార్ గుప్తాను అభినందించిన ఎమ్మెల్యే

కామారెడ్డి, అక్టోబర్ 22 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మానవతా దృక్పథంతో చేపట్టిన సేవా కార్యక్రమంలో భాగంగా, పిట్లం మండల కేంద్రానికి చెందిన కొంతం రాజ్ కుమార్ గుప్తా తన తండ్రి జ్ఞాపకార్థం రిఫ్రిజిరేటర్‌ను విరాళంగా అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలకు ఉపయోగపడేలా ఈ విరాళాన్ని అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ,కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన సౌకర్యాలను సమకూర్చడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, సమాజానికి ఉపయోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తినిస్తాయని నాయకులు తెలిపారు. తన తండ్రి జ్ఞాపకార్థం ప్రజలకు ఉపయోగపడే విధంగా రిఫ్రిజిరేటర్‌ను విరాళంగా అందించిన కొంతం రాజ్ కుమార్ గుప్తా ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చికోటి మనోజ్ కుమార్ గారు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఇతర నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

తెలంగాణా రాభిన్ హుడ్ పండుగ సాయన్నను యువత ఆదర్శంగా తీసుకోవాలి!

-సాయన్న విగ్రహాన్ని ప్రభుత్వం ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి
-బీసీ జేఏసీ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 22:(తెలంగాణ పత్రిక):-



తెలంగాణ రాబిన్ హుడ్ గా పేరుగాంచిన పండుగ సాయన్న ముదిరాజ్ ఆనాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఒక సరికొత్త బహుజన రాజ్యం స్థాపించడానికి తీవ్ర ప్రయత్నం చేశాడని బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోనిఅమరవీరుల స్తూపం వద్ద గురువారం సాయన్న 174వ, జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సాయన్న మహబూబ్ నగర్ జిల్లాలో ఒక సామాన్య ముదిరాజ్ కుటుంబంలో జన్మించాడని అతను మంచి పరాక్రమవంతుడు, బలశాలి అని అన్నారు. అతను పేద ప్రజల పక్షాన నిలబడి ఆధిపత్య వర్గాలపై యుద్ధం చేశాడన్నారు. ఆ రోజుల్లో పెత్తందారులు,దేశ్ ముక్, కరణం పటేల్, భూస్వాములు స్వైర విహారం చేస్తూన్న తరుణంలో సాయన్న ఒక దళాన్ని ఏర్పాటు చేసుకొని సొంతంగా ఆయుధాలు తయారు చేయడం నేర్చుకున్నాడని అటు పిమ్మట ధనవంతులను,భూస్వాములను,సంపన్నుల ఇళ్ల పైన దాడి చేసి గోదాములు పగలగొట్టి ధాన్యం బస్తాలు బయటకు తెచ్చి పేదలకు పంచేవాడని ఆ క్రమంలో పేద ప్రజలకు దేవుడయ్యారని అన్నారు. బడుగు బలహీన వర్గాలు అందరినీ ఏకం చేసి వారిని చైతన్యపరచుటలో విజయం సాధించాడని అన్నారు. ఓర్వలేని కొందరు భూస్వాములు అతనిని బంధీపోటు దారుడని ముద్ర వేసి చంపేసారన్నారు. ఇప్పటికైనా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పండుగ సాయన్న ముదిరాజ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటుచేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలందరూ ఏకమై ఐక్యమత్యమై ఒకతాటిపైకి వచ్చి మన హక్కులను మన రాజ్యాధికారాన్ని సాధించుకోవాలన్నారు. ముఖ్యంగా పండుగ సాయన్న ముదిరాజ్ ఆశయ సాధన కొరకు యువత ప్రతి ఒక్కరు నడుం బిగించి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి యం డీ అహ్మద్ ఖాన్, ధర్మానాయక్, నక్క వెంకటేష్ ముదిరాజ్, సందీప్, సునీల్ క్రాంతి,విజయ్, లవన్ కుమార్,దుర్గాప్రసాద్ శ్రీనివాస్, అశోక్,కృష్ణ, వంశీ జస్వంత్, నాగరాజ్, విజయ,మౌనిక, స్వాతి,రాధిక, శ్వేత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 22 అక్టోబర్



ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుని వర్షపాతం తగ్గడం, ఉష్ణోగ్రతలు పెరగడం వంటి ప్రతికూల పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రజలు కూడా భాగస్వాములై విద్యుత్, నీటిని అత్యంత పొదుపుగా వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, .నీరు ప్రతి ఒక్కరికీ అత్యంత విలువైన సహజ వనరు అని, రానున్న రోజుల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, సాగునీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకే వినియోగించుకోవాలని తెలిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేలా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా విద్యుత్ వినియోగంలోనూ పొదుపు పాటించాలని, అవసరం లేనప్పుడు లైట్లు, ఫ్యాన్లు, ఇతర విద్యుత్ పరికరాలను ఆపివేయాలని సూచిం చారు. విద్యుత్‌ను అనవసరంగా వినియోగించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించడం ద్వారా విద్యుత్ డిమాండ్‌ను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని, తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ, సమస్యలు ఉత్పన్న మయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ శాఖల సమన్వయంతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. నీరు, విద్యుత్ పొదుపును ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి ఆచరించాలని, ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగానికి ప్రజలందరూ సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఒక ప్రకటన లో విజ్ఞప్తి చేశారు.

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తక్కువ నీటితో పండే ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం

-రైతులకు సూచించిన మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి

తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 22



దమ్మపేట: ఎల్‌నినో ప్రభావంతో రానున్న యాసంగి సీజన్‌లో వర్షపాతం, సాగునీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శీలం చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను ఎంచుకోవాలని, నీటి వినియోగాన్ని తగ్గించే సాగు పద్ధతులను అనుసరించాలని తెలిపారు. దమ్మపేట మండలం మల్లారం రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన దృశ్యశ్రవణ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులతో మాట్లాడారు. అనంతరం సాగు భూముల సంరక్షణ, రానున్న యాసంగి పంటల ప్రణాళికపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల్లో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల ఎంపికపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. సాగునీటి లభ్యత, భూగర్భ జలమట్టం, నేల స్వభావం, స్థానిక వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని సాగు చేపట్టాలన్నారు. నీటి కొరత కారణంగా పంటలు దెబ్బతినకుండా ముందు గానే తగిన ప్రణాళిక రూపొందించుకోవాలని పేర్కొ న్నారు. యాసంగి సీజన్‌లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా శనగ, పెసర, మినుము, వేరుశనగ, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. పామాయిల్ సాగును కూడా అనుకూలతను బట్టి పరిశీలించాలని తెలిపారు. పంటలను ఎంపిక చేసుకునే ముందు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా సాగు చేపట్టాలని కోరారు. వరి సాగుకు అధికంగా నీరు అవసరమయ్యే నేపథ్యంలో నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగించడం, సాగు ఖర్చులను నియంత్రించడం, అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా ఉపయోగించుకోవడం ద్వారా వ్యవసాయంలో నష్టాలను తగ్గించుకోవచ్చని వివరించారు. రైతులు పంటల ఎంపిక నుంచి కోత వరకు శాస్త్రీయ పద్ధతులను పాటించాలని, వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

హెచ్ఐవి నివారణకు అందరూ బాధ్యతగా పనిచేయాలి

-ఎన్ ఎసి ఓ కన్సల్టెంట్ రాజీవ్ రంజాన్ తివారి

కామారెడ్డి, అక్టోబర్ 22,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఎన్ ఎ సి ఓ కన్సల్టెంట్ ఇన్ఫర్మేషన్ డివిజన్ నుండి శ్రీ రాజీవ్ రంజన్ తివారి టి జి ఎస్ ఏ సి ఎస్ డాక్టర్ రాజేశం ఏపీ డి బృందం కామారెడ్డి జిల్లాలో మొబిలైజేషన్ లో భాగంగా కామారెడ్డి జిల్లా నుగురువారం తనిఖీ చేయడం జరిగింది. దీనిలో భాగంగా ప్రతి గర్భిణీ స్త్రీ కి హెచ్ఐవి మరియు సేఫిలిసిస్, హెచ్సివి టెస్ట్ ఎలా జరుగుతున్నాయి ఒకవేళ పాజిటివ్ వచ్చిన కేసులను ఎలా ట్రీట్ చేస్తున్నారు అవసరమైతే అయ్యర్ సెంటర్కు ఎలా రిఫర్ చేస్తున్నారు . రికార్డులను తనిఖీ చేస్తూ పలు సూచనలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ ఎస్ సి ఓ కన్సల్టెంట్ రాజీవ్ రంజన్ తివారి మాట్లాడుతూ దేశంలో ఉన్నటువంటి అన్ని జిల్లాల్లో కామారెడ్డి జిల్లా సురక్షిత్ ప్లస్ లో భాగం అయినందుకు కామారెడ్డి జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ సిబ్బంది అందరికీ కూడా వారు చేసిన కృషికి అభినందనలు తెలియజేయడం జరిగింది రాబోయే రోజుల్లో సురక్షిత్ ప్లస్ గా జిల్లాలో మార్పులు తేవడానికి తగినటువంటి సహాయ సహకారాలు ప్రభుత్వం తరపున అందజేయడం జరుగుతుందని తెలియజేశారు అదేవిధంగా సిబ్బంది కృషి కూడా తగిన తోడ్పాటు అందించాలని రాబోయే రోజుల్లో కామారెడ్డి జిల్లా మోడల్ జిల్లాగా అవతరించాలని ఆకాంక్షిస్తూ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ రాజేశం మాట్లాడుతూ నిజంగా కామారెడ్డి జిల్లా ఎయిడ్స్ కంట్రోల్లో నియంత్రణ సిబ్బంది కృషిని ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాద్ సార్, డిప్యూటీ డైరెక్టర్ నరేష్ సార్ , జిల్లా అధికారులు డి ఎం హెచ్ ఓ వెంకట్ సార్ , ప్రోగ్రాం ఆఫీసర్. ప్రదీప్ సార్ , డి పి ఎం సుధాకర్ సార్ సిఎస్ఓ నవీన్ సర్ ఏఆర్టిమెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ స్నేహ, డాక్టర్ ఆంచల్ శ్రీ వాత్స, కౌన్సిలర్ నాగరాజు, ప్రవీణ్ శేఖర్ లలిత కుమారి చిరంజీవి మహారాజ్ ప్రసాద్ వివిధ ఎన్జీవోల ప్రతినిధులు , జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి సిబ్బంది పాల్గొన్నారు అనంతరం జిల్లా ప్రగతి నివేదిక కలెక్టర్ కి సమర్పించి చర్చించడం జరిగింది. దీనికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకట్ సార్ మరియు గౌరవ కలెక్టర్ ఆసీస్ సంఘం గారు సంతృప్తిని విలియబుచ్చడం జరిగింది రాబోయే రోజుల్లో కామారెడ్డి జిల్లా హెచ్ఐవి నియంత్రణలో అందర్నీ భాగస్వామిని చేసి అరికాడదామని చెప్పి గౌరవ కలెక్టర్ ఎన్ ఎ సి ఓ కన్సల్టెంట్ , ప్రతినిధులకు తెలిపారు

ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

టేక్మాల్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 22

టేక్మాల్: ముదిరాజ్ సమాజం రాజకీయంగా, ఆర్థికంగా స్వావలంబన సాధించడానికి ప్రతి ఒక్కరూ సంఘటితంగా పనిచేయాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కంది మాణెయ్య పిలుపునిచ్చారు. పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకుని గురువారం మండల పరిధిలోని ఎల్లంపల్లిలో ఎల్లంపల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకల సందర్భంగా ఎల్లంపల్లి గ్రామం నుంచి టేక్మాల్ చౌరస్తా మీదుగా పట్టణ పురవీధుల గుండా భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. యువకులు ముదిరాజ్ జెండాలు చేతబూని, డిజే పాటల నడుమ ఉత్సాహంగా స్టెప్పులు వేస్తూ ర్యాలీని ముందుకు నడిపించారు. అనంతరం ఎల్లంపల్లిలో సంఘం జెండాను ఆవిష్కరించారు. ర్యాలీ అనంతరం నిర్వహించిన మండల ముదిరాజ్ మహాసభలో ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి,



పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. నిజాం పరిపాలనలో ప్రజలను వెట్టిచాకిరీ చేయిస్తూ, అధిక పన్నులతో అణచివేసేవారు. ఈ దౌర్జన్యాలు, వివక్షను చూసి చిన్నతనం నుంచే సాయన్నలో తిరుగుబాటు మొదలైందన్నారు. రైతుల కష్టాల్లో తోడుగా ఉంటూ, దొరల అరాచకాల నుంచి గ్రామీణ ప్రజలకు రక్షణగా నిలిచారు. పండుగ రోజుల్లో పేదలకు తిండి, బట్టలు అందేలా చూసేవారని, అందుకే ఆయనకు 'పండగ' సాయన్న అనే పేరు మరింత స్థిరపడిందని తెలిపారు. ముదిరాజులు ఏ పార్టీలో ఉన్నప్పటికీ రాజకీయంగా ఎదగాలని, ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా ఐక్యత చాటి స్వజాతి అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ముదిరాజ్ సమాజం సామాజికంగా, ఆర్థికంగా ఇంకా వెనుకబడి ఉందని, ఆదుకోవడానికి రిజర్వేషన్ ఫలాలు పూర్తిస్థాయిలో దక్కాలన్నారు. ఇందులో భాగంగా ముదిరాజులను బీసీ-డి నుంచి బీసీ-ఎ గ్రూపులోకి మార్చాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం, భావితరాల ఉజ్వల భవిష్యత్తు కోసం సంఘటితంగా ఉంటూ ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి

-నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, ప్రతి నీటి బొట్టును సంరక్షించాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, అక్టోబర్ 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గుతున్న నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో పంటల సాగు చేపట్టాలని, నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. గురువారం సదాశివనగర్ మండలం ధర్మారావుపేట గ్రామంలోని రైతు వేదికలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలు, పత్తి మార్కెటింగ్, కనీస మద్దతు ధరలపై రైతులకు అవగాహన కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, మార్కెటింగ్ విధానాలు, మద్దతు ధరలకు సంబంధించిన సమాచారాన్ని రైతులకు చేరవేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమం, ఖేత్ బచావో అభియాన్‌లో భాగంగా రైతులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంతో పాటు కామారెడ్డి జిల్లాలోనూ వర్షపాతం తక్కువగా నమోదవుతోందని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో భూగర్భ జలమట్టం సుమారు నాలుగు నుంచి ఐదు మీటర్ల మేర తగ్గిందని పేర్కొన్నారు. సదాశివనగర్, పెద్దకొడప్గల్, మహమ్మద్ నగర్ తదితర మండలాల్లో వర్షపాతం లోటు కారణంగా పొడి వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. రాబోయే ఎనిమిది నుంచి తొమ్మిది నెలలు నీటి నిర్వహణ పరంగా అత్యంత కీలకమని, నిజాంసాగర్ ఆయకట్టుతో పాటు చిన్న చెరువులు,



ఇతర నీటి వనరుల్లో నీటి లభ్యతను అంచనా వేసి రైతులు పంటల సాగుపై నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం

రాబోయే యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను బట్టి వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, జొన్న, మొక్కజొన్న, శనగ, కంది, వేరుశనగ వంటి ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. నీటి లభ్యతను అంచనా వేయకుండా అధిక నీటి అవసరమయ్యే పంటలను సాగు చేస్తే రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భూమి స్వభావం, నేల పరిస్థితులు, నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు.

నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి

ప్రతి ఇంటి వద్ద, ప్రతి గ్రామంలో వర్షపు నీటిని ఒడిసిపట్టే చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఇంకుడు గుంతలు, వ్యవసాయ క్షేత్రాల్లో నీటి నిల్వ గుంతలు, భూగర్భ జలాల పునరుద్ధరణ నిర్మాణాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వర్షపు నీరు వృథా కాకుండా సంరక్షించడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. రైతులు నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, రాబోయే కాలానికి తగిన విధంగా నీటి నిర్వహణ చేపట్టాలని కోరారు.

నేల ఆరోగ్య పరిరక్షణతో సాగు ఖర్చులు తగ్గించాలి

ఖేత్ బచావో అభియాన్‌లో భాగంగా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, భూసారాన్ని పునరుద్ధరించడం, రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగాన్ని తగ్గించడంపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించడం, పంట మార్పిడి విధానాన్ని పాటించడం, పంట వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం వంటి శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను క్రమంగా అవలంబించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించి, నేల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని పేర్కొన్నారు.

ఉద్యాన పంటలతో అదనపు ఆదాయం

రైతులు తమ భూమి స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా ఆయిల్‌పామ్, కూరగాయలు తదితర ఉద్యాన పంటల సాగును పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు, ఆదాయాన్ని పెంచుకునేందుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, పంటల ఎంపికలో అప్రమత్తంగా ఉండాలని, ప్రతి నీటి బొట్టును సమర్థంగా వినియోగించుకుంటూ నీటి సంరక్షణ చర్యల్లో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, సర్పంచ్ వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి, తహసీల్దార్ మార్కెటింగ్ అధికారి రమ్య, సత్యనారాయణ, ఎంపీడీవో, ఎంపీపీ, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరీ నిర్మూలనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

-'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,అక్టోబర్ 22 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోవెట్టిచాకిరీ బాధితులు టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ 080-69434343ను వినియోగించుకోవాలి వెట్టిచాకిరీ నిర్మూలనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం అధికారులను ఆదేశించారు. వెట్టిచాకిరీ నిర్మూలన, కార్మికుల హక్కుల పరిరక్షణ, బాధితులకు అందించే సహాయంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన 'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనాన్ని గురువారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వెట్టిచాకిరీ నిరోధక చట్టం అమల్లో ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఇటువంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. వెట్టిచాకిరీకి సంబంధించిన ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి, బాధితులను గుర్తించి రక్షించడంతో పాటు వారికి అవసరమైన పునరావాసం, ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్మికులకు తమ హక్కులపై అవగాహన కల్పించి,



వెట్టిచాకిరీ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించే స్వేచ్ఛా రథం ద్వారా అసంఘటిత కార్మికులు, వెట్టిచాకిరీకి గురయ్యే ప్రమాదం ఉన్న వర్గాలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. వ్యవసాయం, ఇటుక బట్టీలు, చేపలు, రొయ్యల పెంపకం, గనులు, క్వారీల వంటి రంగాల్లో పనిచేసే కార్మికులకు వెట్టిచాకిరీ దుష్పరిణామాలు, కార్మిక హక్కులు, ఫిర్యాదుల నమోదు విధానాలపై అవగాహన కల్పించనున్నారు.


టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు

వెట్టిచాకిరీకి గురైనవారు లేదా అలాంటి ఘటనల గురించి తెలిసినవారు 080-69434343 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. కరపత్రాలు, ఇతర సమాచార సామగ్రి ద్వారా గ్రామీణ ప్రాంతాలు, పని ప్రదేశాల్లో ఈ హెల్ప్‌లైన్ వివరాలను విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. అప్పులు, ముందస్తు చెల్లింపులు లేదా బలవంతపు ఒత్తిళ్ల కారణంగా వెట్టిచాకిరీలో చిక్కుకున్న కార్మికులకు ప్రభుత్వ సహాయ వ్యవస్థలపై అవగాహన కల్పించనున్నారు. అధికారుల ప్రతిజ్ఞ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ డాక్టర్ మున్నం శశికుమార్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. వెట్టిచాకిరీ బాధితులను గుర్తించడం, వారిని రక్షించడం, పునరావాసం కల్పించడం, వారికి న్యాయం జరిగేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్, జిల్లా పంచాయతీ అధికారి మురళి, అంతర్జాతీయ న్యాయ సహాయ సంస్థ ప్రతినిధి ఆనంద్ కుమార్‌తో పాటు కార్మిక శాఖ, పోలీసు శాఖ, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం, జిల్లా న్యాయ సేవల సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 22:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ నియోజకవర్గం లోని అడవిదేవులపల్లి మండలం బాలెంపల్లి గ్రామానికి చెందిన రమావత్ లక్ష్కర్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహ యజమాని రమావత్ లక్ష్కర్ ని, వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి, నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు. వారి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, మాజీ జెడ్పిటిసి కుర్ర సేవియా నాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను నాయక్, కొర్ర కృష్ణకాంత్,



చందు మెగావత్ , ముని నాయక్, బాలాజీ నాయక్, కనిగిరి శ్రీను, దైద వెంకయ్య, లస్కర్ ,రమేష్, ముత్యాలు, రంగా, చిన్న, రవి, నాగేశ్వరరావు, తోల్చనాయక్, శ్రీను నాయక్, బాలు నాయక్, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

24న కామారెడ్డిలోతల సేమియా బాధిత చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం

కామారెడ్డి ,అక్టోబర్ 22 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో 24వ తేదీ శనివారం రోజున ఉదయం 10:00 నుండి తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని జిల్లా పోలీసు శాఖ వారు నిర్వహించడం జరుగుతుంది కావున రక్తదాతలు పెద్ద సంఖ్యలో రక్తదానం చేసి తల సేమియా బాధిత చిన్నారుల ప్రాణాలను కాపాడగలరని మనవి. ఒక రక్తదాత అందజేసే రక్తంతో ఒక చిన్నారి ప్రాణాలను 15 రోజులపాటు కాపాడవచ్చును.

పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 22

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు హేమచంద్రపురం పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పండుగ సాయన్న ముదిరాజ్ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాడిన ధైర్యవంతుడైన యోధుడని తెలిపారు. పేదలు, బలహీన వర్గాల కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు లాల్ బాబు, నరసింహారావు, కృష్ణారావు ఆర్ఎస్ఐలు హరీష్, శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొని ఘన నివాళులర్పించారు.

ఆర్థిక రిజర్వేషన్ల పేరుతో కొత్త డ్రామా

-నీల నాగరాజు సాప శివరాములు బిసి విద్యార్థి,సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు



కామారెడ్డి, అక్టోబర్ 22 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల పేరుతో కొంత మంది బిసి వ్యతిరేకులు బీసీ కులగణనను తప్పుదారి పట్టించడానికే రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమం చేపడుతున్నారు. రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం చేసేవాళ్లంత దేశద్రోహులే అని అన్నారు. రిజర్వేషన్లను వ్యతిరేకించే వాళ్ళ మొదటగా రాజ్యాంగానికి విరుద్ధంగా అమలవుతున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేయాలని ఆ తర్వాతనే సామాజిక రిజర్వేషన్లపై చర్చ పెట్టాలని కోరారు, రిజర్వేషన్లపై ప్రతిరోజు కుట్రలు చేస్తున్న వారికి ఒకటి సవాల్ చేస్తున్నాశీ, రిజర్వేషన్లు రద్దు కావాలని మేము కూడా కోరుకుంటున్నాం కానీ దేశ సంపదను,దేశంలోని సహజ వనరులను పందికొక్కుల దోచుకుతిన్న కార్పొరేట్ దిగ్గజాలు, పెట్టుబడుదారులు, భూస్వాములు మొదలుకొని అందరి ఆస్తి హక్కులను రద్దుచేసి, దేశ సంపదను జాతీయం చేసి జనాభా దామాషా ప్రకారం సమానమైన పంపిణీ చేపట్టిన తర్వాత రిజర్వేషన్లు రద్దు చేసుకోవచ్చని సవాల్ విసిరారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి జనగణన లో కులగణన చేర్చాలని లేని పక్షంలోపెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు నరేందర్, నర్సింలు,శంకర్,ప్రవీణ్,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

జేబీఎస్ నుండి దోమకొండ కుబస్సు సర్వీస్ నడపండి

కామారెడ్డి, అక్టోబర్ 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి జేబీఎస్ నుండి బస్ సర్వీసును నడపాలని కోరుతూ మేడ్చల్ డిపో మేనేజర్ కు గురువారము దోమకొండ సర్పంచ్ ఐరన్ నరసయ్య వినతి పత్రం అందజేశారు. హైదరాబాదుకు రాకపోకలకు దోమకొండ మండల ప్రజలకు రవాణా సౌకర్యం లేదని జేబీఎస్ నుండి దోమకొండ వరకు బస్సు సర్వీస్ ఏర్పాటు చేస్తే విద్యార్థులకు వ్యాపారులకు రాజధాని రాకపోకలకు అనుగుణంగా ఉంటుందని డిపో మేనేజర్ ను కోరినట్లు ఆయన తెలిపారు.

కామారెడ్డిలో లంపీ స్కిన్ వ్యాధి కలకలం



కామారెడ్డి, అక్టోబర్ 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో సంచరిస్తున్న ఆవులు, లేగదూడల్లో లంపీ స్కిన్ వ్యాధి కలకలం రేపుతోంది. జిల్లా కేంద్రంలోని రామ్ మందిర్, స్టేషన్ రోడ్, వీక్లీ మార్కెట్ రోడ్లలో ప్రతిరోజూ వందలాది ఆవులు, లేగదూడలు రోడ్లపై సంచరిస్తుంటాయి. వీటిలో ఇప్పటికే పదుల సంఖ్యలో ఆవులు, లేగ దూడలకు ఈ వ్యాధి సోకింది. వ్యాధి సోకడంతో మేత మేయలేక, రోడ్లపై నడవలేక పశువులు తీవ్ర అవస్థలు పడుతున్నాయి. కనీసం లేవలేని స్థితిలో నిస్సహాయంగా నేలపై పడుకుంటున్నాయి. శరీరంపై పెద్ద పెద్ద బొబ్బలు, పుండ్లతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. వ్యాధి సోకిన పశువుల కారణంగా రోడ్లపై వెళ్లే వాహనదారులు, పాదచారులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యాధి సోకిన పశువులకు వెంటనే వెటర్నరీ వైద్య బృందంతో చికిత్స అందించి నివారణ చర్యలు చేపట్టాలని, వ్యాధి మరింత వ్యాప్తి చెందక ముందే మిగతా పశువులకు టీకాలు వేయాలని కామారెడ్డి పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై పశు వైద్యాధికారి డాక్టర్ రవి కిరణ్ మాట్లాడుతూ.. నాలుగు నెలల క్రితమే పశు వులకు ముందస్తుగా లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. సంవత్సరానికి ఒకసారి వేయాల్సిన లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాలు ముందస్తుగా వేసినప్పటికీ ఏదైనా సమస్యతో స్కిన్ వ్యాధి వచ్చి ఉంటుందని, వాటిని పరిశీలించి తగిన చికిత్సలు అందజేస్తామని తెలిపారు.

తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్

కామారెడ్డి ,అక్టోబర్ 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ రక్షణ సేన కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా గైని శ్రీనివాస్ గౌడ్ నియమి తులయ్యారు. తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురా లు కల్వకుంట్ల కవిత ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఇదే సమయంలో జిల్లా కమిటీని అనుబంధ విభాగాల కమిటీని కూడా ప్రకటించారు కామారెడ్డి జిల్లా కమిటీలో జిల్లా అధ్యక్షుడిగా గైని శ్రీనివాస్ గౌడ్ కార్యదర్శిగా చందు జిల్లా మీడియా కోఆర్డినేటర్గా గంగాధర్ నిమతులయ్యారు జిల్లా అనుబంధ విభాగం ల కమిటీ లో జిల్లా యూత్ అధ్యక్షుడిగా జై సింగ్ జిల్లా దళిత వింగ్ అధ్యక్షుడిగా సంజీవులు బంజారా వింగ్ అధ్యక్షుడిగా నానాక్ సింగ్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మహమూద్ ఇర్ఫాన్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా జొన్నల రామకృష్ణ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడిగా వినోద్ కుమార్ నీ ముతులయ్యారు నియోజకవర్గ అనుబంధ విభాగాల కమిటీలో టిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ వింగ్ అధ్యక్షుడిగా మోము అది నియమితులయ్యారు నూతనంగా నియమితులైన జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తో పాటు కమిటీ సభ్యులకు తెలంగాణ రక్షణ సేన శ్రేణులు శు భాకాంక్షలు తెలిపారు.

హరీశ్‌రావుకు జమ్మి అందజేసిన మూడవత్ రాంబల్ నాయక్

-దసరా పర్వదినం సందర్భంగా మర్యాదపూర్వక భేటీ

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(తెలంగాణ పత్రిక)



విజయానికి, శుభానికి ప్రతీకగా భావించే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు మూడవత్ రాంబల్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశా రు. ఈ సందర్భంగా సంప్రదాయాన్ని అనుసరిస్తూ హరీశ్‌రావుకు జమ్మి అందజేసి దసరా శుభాకాంక్షలు తెలి పారు. పండుగ సందర్భంగా హరీశ్ రావు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలకు మరింత సేవలందించే అవకాశం కలగాలని మూడవత్ రాంబల్ నాయక్ ఆకాంక్షించారు. దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషం, శాంతి, అభివృద్ధిని తీసుకురావాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. సంప్రదాయబ ద్ధంగా జమ్మి అందజేసుకుంటూ విజయదశమి పర్వదినం ప్రత్యేకతను చాటుకున్నారు.

ఒడ్డేలింగాపూర్ లో ఆనందోత్సవాలతో బతుకమ్మ సంబరాలు

జగిత్యాల, అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా రాయికల్ మండల్ ఒడ్డెలిం గాపూర్ లో బతుకమ్మ సంబరాలు అంగ రంగా వైభవంగా నిర్వహించారు. గ్రామం లోని ఆడపడుచులు చిన్నారులు బతుకమ్మ ఆడుతూ పాడుతూ సంబరాల్లో నిమగ్నమయ్యారు. గౌరమ్మ బతుకమ్మ అమ్మవారి పాటలు పాడుతూ నాట్యాలు నృత్యాలతో ఆనందోత్సవాలతో హల్చల్ చేశారు. అనంతరం ఆడపడుచులు గౌరమ్మను సాగనంపి సత్తు స్వీట్ పదార్థాలను స్వీకరించి పెద్దవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోదాసు రాజారెడ్డి నరేష్ గంగారెడ్డి సాయిలు స్వామి పాపయ్య మల్లేశం నరసయ్య పెద్ద నరసయ్య శ్రీను గ్రామ ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నీ కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి

కామారెడ్డి, అక్టోబర్ 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



నిజామాబాద్‌లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగడ్డం చంద్రశేఖర్ రెడ్డి కామారెడ్డి నియోజకవర్గం నేతలు మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారో గ్యాలు, శాంతి సౌభాగ్యాలు నింపాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజలకు సేవ చేస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావ్ ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, నిజామాబాద్ డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రెటరీ రాంభూపాల్, టిపిసిసి జనరల్ సెక్రెటరీ రాజేశ్వర్(నిర్మల్), కరీంనగర్ డిసిసి అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, ఉన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గడ్డమీది మహేష్, డిసిసి ఉపాధ్యక్షులు సబ్బాని హరికృష్ణ, సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షులు మెహర్ బాబా గౌడ్, మాజీ కౌన్సిలర్ పంపరి శ్రీనివాస్, జమీల్, సలీం, పిడుగు సాయిబాబా, చింతల రవీందర్ గౌడ్, సేవాదళ్ యూత్ అధ్యక్షులు నర్సిల్ల మహేష్ ఉన్నారు.

జిల్లాలో ప్రారంభమైన గ్రామ పంచాయతీ స్థాయి ప్రత్యేక ఆర్థిక అవగాహన శిబిరాలు







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 22

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఆర్థిక అవగాహన శిబిరాలు ప్రారంభం అయ్యాయి. జూలూరుపాడు మండలం అనంతారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన శిబిరంలో బ్యాంకులు అందిస్తున్న వివిధ సేవలు, కె. వై.సి. అప్డేట్ చేసుకోవడం, ఉపయోగంలో లేని ఖాతాల పునరుద్ధరణ, ప్రధాన మంత్రి జీవన జ్యోతి, ప్రధాన మంత్రి సురక్ష భీమా పథకాలు, అటల్ పెన్షన్ యోజన పథకం, పొదుపు పథకాలు, డిజిటల్ లావాదేవీల అవశ్యకత, సైబర్ మోసాలకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, సైబర్ మోసం జరిగినపుడు 1930 టోల్ ఫ్రీ నంబర్ ఉపయోగం, కిసాన్ క్రెడిట్ కార్డు, క్లెయిమ్ చేయని డిపాజిట్లు, వాటిని తిరిగి తీసుకునే విధానం, రుణాల సక్రమ చెల్లింపు వల్ల కలిగే ఉపయోగాలు, నామినేషన్ సౌకర్యం తదితర వివరాలు తెలియ చేశారు. ప్రజలు అడిగిన వివిధ సందేహాలు నివృత్తి చేశారు. కస్టమర్ సర్వీస్ పాయింట్ సిబ్బంది ఆసక్తి గల ఖాతాదారులకు భీమా పథకాలలో నమోదు చేసి, సర్టిఫికెట్ లు అందించారు. డిసెంబర్ 31 లోగా జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ లో కనీసం ఒక శిబిరం నిర్వహించే విధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అన్ని బ్యాంక్ శాఖలు, ప్రభుత్వ శాఖల సమన్వయంతో కృషి చేస్తున్నట్లుగా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి తెలియ చేశారు. ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ పి.జి.ఎన్. శర్మ, ఎం.పి.డి.ఓ. టి. రవి, సర్పంచ్ రమేష్, పం చాయతీ కార్యదర్శి శైలజ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జూలూరుపాడు మేనేజర్ ప్రవీణ్, తెలం గాణ గ్రామీణ బ్యాంక్ గుండెపూడి మేనేజర్ వెన్నెల , పే పాయింట్ కస్టమర్ సర్వీస్ పాయింట్ జిల్లా సమన్వయ కర్త కిషోర్, సి.ఎఫ్.ఎల్. సిబ్బంది నాగరాజు తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పి చంద్రమౌళి యాదవ్ ఆధ్వర్యంలో అలాయ్ బలాయ్

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి

నియోజకవర్గం అక్టోబర్ 22.





పి. చంద్రమౌళి యాదవ్ ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్.ఈదుల నాగులపల్లి శంకర్ దుర్గ ఫంక్షన్ హాల్లో దసరా పండుగ సందర్భంగా పి చంద్రమౌళి నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్.ఈ అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించి ప్రముఖులను నాయకులను మిత్రులను అభిమానులను కలిపినందుకు పి చంద్రమౌళి కి దసరా శుభాకాంక్షలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మనమందరం ఇలాగే కలిసి ఉండాలని ఐక్యమత్యంగా ఉండాలని ఐక్యమత్యమే మహాబలం అని అన్నారు. అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో ఆయురారోగ్యాలతో పండగ వాతావరణం ఆనందంగా గడపాలని అన్నారు.ఈ అలయ్ బలయ్ కార్యక్రమం అందర్నీ ఐక్యమత్యం చేసే కార్యక్రమం అని అన్నారు ఈ కార్యక్రమంలో పాములేటి యాదవ్, బోయిని మహేష్ యాదవ్, కృష్ణ యాదవ్, మల్లేష్ యాదవ్, రాఘవేందర్ బన్నీ యాదవ్, నాగపూర్ మహేష్ యాదవ్, నాగార్జున యాదవ్, మరియు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపినారు.

ఎల్-నినో ముప్పును దృష్టిలో పెట్టుకుని పంటల సాగులో మార్పులు చేసుకోవాలి

-తక్కువ నీటితో అధిక ప్రయోజనం పొందే పంటలను ఎంచుకోవాలి

-రైతులకు షాద్‌నగర్ ఏడీఏ రమాదేవి సూచన

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22(తెలంగాణ పత్రిక)



మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఎల్-నినో ప్రభావం నేపథ్యంలో రైతులు సాగు విధానాల్లో ముందస్తు మార్పులు చేసుకోవాలని షాద్‌నగర్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు రమాదేవి సూచించారు. భవిష్యత్తులో నీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని యాసంగిలో వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని ఆమె పేర్కొన్నారు. ఫరూక్‌నగర్ మండలం బూర్గుల గ్రామంలో గురువారం వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్ శాఖల అధికారులు రైతు పెంబళ్ల శ్రీధర్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. క్షేత్రస్థాయిలో పంటల సాగు విధానాలను పరిశీలించి, నీటి పొదుపు, పంటల ఎంపిక, సూక్ష్మ సేద్య పద్ధతులపై రైతుకు అవగాహన కల్పించారు. రైతు శ్రీధర్ తనకున్న నాలుగున్నర ఎకరాల భూమిలో రెండున్నర ఎకరాల్లో తుంపర సేద్యం ద్వారా బెండకాయ, టమాట పంటలను సాగు చేస్తున్నట్లు అధికారులకు వివరించారు. వ్యవసాయ శాఖ సూచనల మేరకు వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీరు అవసరమయ్యే పంటలను ఎంచుకున్నట్లు తెలిపారు. మిగిలిన రెండు ఎకరాల్లోనూ ఆరుతడి పంటలు సాగు చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏడీఏ రమాదేవి మాట్లాడుతూ రైతులు నీటి లభ్యతను బట్టి రబీ జొన్న, కుసుమ, పెసర, మినుములు, సజ్జలు, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, నువ్వులు, కూరగాయలు వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. పంటల ఎంపికలో నేల స్వభావం, భూమి రకం, నీటి వనరులు, మార్కెట్‌లో డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని తెలిపారు.

సూక్ష్మ సేద్యంతో సాగు ఖర్చులకు కళ్లెం

నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు బిందు సేద్యం, తుంపర సేద్యం వంటి ఆధునిక పద్ధతులను రైతులు అవలంబించాలని ఏడీఏ సూచించారు. ఉద్యానవన శాఖ ద్వారా అర్హత మేరకు సబ్సిడీపై అందుబాటులో ఉన్న బిందు సేద్య పరికరాలను వినియోగించుకోవాలని కోరారు. నేలలో తేమను కాపాడటం, నీటిని పొదుపుగా వినియోగించడం, సాగు వ్యయాలను నియంత్రించడం ద్వారా ప్రతికూల వాతావరణ పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకుంటూ సాగు చేపట్టాలని రమాదేవి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్, ఉద్యానవన అధికారి హిమబిందు, కాటన్ సీపీఓ తిరుమలరావు, ఏఎంసీ కార్యదర్శి వెంకట్ రెడ్డి, సూపర్‌వైజర్ శ్రీశైలం, ఏఈఓ రాంబాబు, హెచ్ఈఓ రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

పండుగ సాయన్న పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం

-పేద ప్రజల పక్షాన నిలిచి ఆధిపత్య వర్గాలపై పోరాడిన వీరుడు పండుగ సాయన్న.

-కలెక్టరేట్ పరిపాలనాధికారి అనంత రామకృష్ణ.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 22





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో గురువారం పండుగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిపాల నాధికారి అనంత రామకృష్ణ పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పండుగ సాయన్న జీవిత విశేషాలను, ఆయన ప్రజాసేవను, పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అనంత రామకృష్ణ మాట్లాడుతూ, పండుగ సాయన్న జీవితం, ఆయన పోరాట పటిమ, పేద ప్రజల పట్ల చూపిన ఆదరణ భావితరాలకు ఆదర్శప్రాయమని తెలిపారు. సమాజంలో అణగారిన వర్గాలు, పేద ప్రజలు ఎదుర్కొంటున్న అన్యాయాలు, అణచివేతలకు వ్యతిరేకంగా నిలిచి పోరాడిన వ్యక్తిగా పండుగ సాయన్నకు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు . ప్రజల కష్టాలను అర్థం చేసుకుని, వారి సంక్షేమం కోసం తన శక్తిని, సామర్థ్యాన్ని వినియోగించిన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తినిస్తుందని అన్నారు. మహబూబ్‌నగర్ సమీపంలోని నవాబ్‌పేట మండలం మేరుగోనిపల్లె గ్రామానికి చెందిన పండుగ సాయన్న చిన్ననాటి నుంచే గ్రామీణ క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచేవారని తెలిపారు. సుమారు 20 కిలోల గుండును ఒక చేత్తో అవలీలగా ఎత్తడంతో పాటు, ఎద్దుల బండిని సైతం ఒక చేత్తో ఎత్తి విసిరే అసాధారణ శారీరక సామర్థ్యం ఆయనకు ఉండేదని వివరించారు. శారీరక బలం, ధైర్యసాహసాలతో పాటు ప్రజల పట్ల సేవాభావం ఆయనలో ప్రత్యేకంగా ఉండేవని తెలిపారు . ఆ కాలంలో పేద ప్రజలు ఆకలి, పేదరికం, సామాజిక అణచివేతలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో పండుగ సాయన్న వారికి అండగా నిలిచారని తెలిపారు. ఆకలితో అలమటించే ప్రజలకు ఆహారం అందించేందుకు సంపన్నుల ఇళ్లలోని ధాన్యపు గోదాముల నుంచి ధాన్యాన్ని తీసుకువచ్చి పేదలకు పంచిపెట్టేవారని తెలిపారు . ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ, దొరల ఆధిపత్యం, అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించారని వివరించారు. ఇందుకోసం తనకంటూ ఒక దళాన్ని ఏర్పాటు చేసుకుని, ఆయుధాలను సమకూర్చుకుని ప్రజల పక్షాన నిలిచారని తెలిపారు. చరిత్రలో ప్రజల కోసం పోరాడిన మహనీయుల జీవితాలను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు . సమాజంలో సమానత్వం, న్యాయం, మానవత్వం, సేవాభావం వంటి విలువలను పెంపొందించు కోవడానికి పండుగ సాయన్న జీవితం స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సమాజంలో ని పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిని విజయలక్ష్మి, బీసీ కమ్యూనిటీ సంఘ నాయకులు సొప్పరి క్రాంతి, బండారి సాగర్, అక్కల మధు, అక్కల సీతారామయ్య, కె. పైడయ్య, ఊదర వెంకటస్వామి, శ్రీనివాస్, ఎ. రాంబాబు, పి. వినయ్, కె. సమ్మయ్య, ఎన్. యాకయ్య, ఎ. సోమయ్య, హారిక, ఉషారాణి, జి. సంధ్యారాణి, ముదరుకోళ్ళ కిషోర్ తదితరులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాపన్నపేటలో ఎరువుల దుకాణాలపై వ్యవసాయ అధికారుల ఆకస్మిక తనిఖీలు

-నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ డీలర్ల పై చర్యలు: జిల్లా వ్యవసాయ అధికారి

పాపన్నపేట, అక్టోబర్ 22:(తెలంగాణ పత్రిక)



పాపన్నపేట మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి కే. దేవ్ మార్ గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ విషయాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి పి. శ్రీనివాస్ రాజు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణాల్లోని రిజిస్టర్లు, గోదాములను అధికారులు పరిశీలించారు. ఎరువుల నిల్వలు, విక్రయాల వివరాలు, రికార్డుల నిర్వహణపై తనిఖీలు చేపట్టారు. ఎరువుల విక్రయాల్లో ప్రభుత్వ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని డీలర్లకు సూచించారు. ఎరువులను తప్పనిసరిగా ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారానే విక్రయించాలని, విక్రయాలకు సంబంధించిన రిజిస్టర్లను అక్రమంగా నిర్వహించాలని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల విక్రయాలు చేపట్టరాదని హెచ్చరించారు. వరి విత్తనాల విక్రయాల విషయంలోనూ సంబంధిత నిబంధనలను పాటించాలని సూచించారు. ఎరువుల విక్రయాల్లో అక్రమాలకు పాల్పడిన నిబంధనలు ఉల్లంఘించిన సంబంధిత లైసెన్స్ దారులపై తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. రైతులకు ఎరువులు సక్రమంగా అందేలా, విక్రయాల్లో పారదర్శకత ఉండేలా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ శాఖ ఏఈఓలు ఆసిఫ్, సంతోష్ కుమార్, డీలర్ ఆర్. రవీందర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

పేదల మనిషి మన పండుగ సాయన్న

-నిజం పాలకులను ఎదిరించి తెగించి పోరాటం చేసిన వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్


తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 22



ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పండగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు పండుగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన ముదిరాజ్ కులస్తులు ఈ సందర్భంగా పిట్టల రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర సంగ్రామంలో తెలంగాణ ప్రాంతంలో బ్రిటిష్ పాలకుల మద్దతుతో పాలిస్తున్న నిజాం రాజులను, వారి పాలనను అలాగే దేశముఖ్‌లు, భూస్వాముల దోపిడీలను ఎదిరించి తెగించి పోరాటం చేసిన పండగ సాయన్న పోరాట స్ఫూర్తి నేటికి ఆదర్శం. నిజాం పాలనలో ఆకలితో అలమటిస్తున్న పేద ప్రజల స్థితిగతులను చూసి చలించిన పండగ సాయన్న దేశముక్, భూస్వాముల ఆస్తులను కొల్లగొట్టి పేదలకు పట్టెడన్నం పెట్టిన పండుగ సాయన్న జయంతి వేడుకలు నేడు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయం. అన్నారు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా రాష్ట్రంలో ఉన్న సుమారు 65 లక్షల ముదిరాజ్ కులస్తులు ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అని అన్నారు సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవారు పండగ సాయన్న. పండుగ సాయన్న భారత స్వతంత్రోద్యమ (1900) కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు ఒక సమాంతర చరిత్ర. పండుగ సాయన్న ఈ సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవాడు. నిజం పాలకుల పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసినందుకు కేవలం 35-38 ఏళ్ల వయసులో చంపబడినాడు. దానధర్మాలు చేసిన ప్రజా నాయకుడిగా, తెలంగాణ రాబిన్‌హుడ్‌గా సుపరిచితుడయ్యాడు. ప్రజలను దోసుకుంటున్న దొరల, దేశముక్ ల, అధికారుల, సంపన్నుల ఆస్తులను తీసుకొని, ఇవ్వకపోతే దోచుకుని పేదలకు పంచి రాబిన్‌హుడ్ లాగా పండుగ సాయన్న పోరాటం చేసి పేద ప్రజల మనసులు గెలుచుకున్నాడు. కేవలం ధనవంతులను కొట్టి పేదవాళ్లకు పెట్టే పని పెట్టుకోలేదు.. పండుగ సాయన్న ఆనాటి నిరంకుశ నిజాం అధికారాలను, అధికారులను ప్రశ్నించి, వారిని ఎదిరించి, తన సొంత పాలనా వ్యవస్థను స్థాపించుకొని, ఒక సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నం చేశాడు. సాయన్నకు అసాధారణమైన శారీరక బలం ఉండేది.. పండుగ సాయన్న ధైర్యసాహసాలను ప్రఖ్యాత జానపద కళాకారుడు దర్శనం మొగులయ్య తన 12 మెట్ల కిన్నెర మీద వీరగాథగా ఆలపించారని చరిత్ర చెబుతుంది. కులాలకు అతీతంగా పేదల పక్షాన నిలబడటం వల్ల ఆయన నేటికీ తెలంగాణ సమాజంలో సామాజిక న్యాయానికి ఒక ప్రతీకగా స్మరించుకోవడం మన బాధ్యత. అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల ఎల్లయ్య పల్లె సర్పంచ్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పిట్టల రవికుమార్ ముదిరాజ్ నాయకులు చొప్పరి రాజయ్య ముదిరాజ్. మచ్చ నర్సింగరావు ముదిరాజ్ పిట్టల రమేష్ ముదిరాజ్ యాదగిరి కిష్టయ్య ముదిరాజ్ యాదగిరి స్వామి ముదిరాజ్. దాసరి రాజు ముదిరాజ్ కలవేన పోచ మల్లు ముదిరాజ్ రాయుళ్ల సారయ్య ముదిరాజ్. పిట్టల సదయ్య ముదిరాజ్ పెండెం కుమార్ ముదిరాజ్ మచ్చ నాగరాజు ముదిరాజ్ యాదగిరి నరేష్ ముదిరాజ్ పిట్టల గట్టయ్య ముదిరాజ్ పిట్టల తిరుపతి ముదిరాజ్ పిట్టల కొమరయ్య ముదిరాజ్ మల్లేష్ ముదిరాజ్ దాసరి కుమార్ ముదిరాజ్ తో పాటు కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

టీఆర్ ఎస్ లో చేరికలు

జగిత్యాల అక్టోబర్ 22 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి



జగిత్యాల పట్టణానికి చెందిన పలువురు యువకులు టిఆర్ఎస్ పార్టీ విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు. స్థానికులు సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ పునుగోటి పవన్ రావు నేతృత్వంలో జగిత్యాల క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరికలు కొనసాగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ పునుగోటి పవన్ రావు టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.జగిత్యాల నియోజకవర్గానికి ఎంపీ హోదాలో కవిత సేవలు వెలకట్టలేవని,వారి మార్గదర్శకంలో పార్టీకి సేవలందిస్తామని ఈ సందర్భంగా కార్యకర్తలు అన్నారు.అనంతరం రాయికల్ మండలం వస్తాపూర్ గ్రామానికి చెందిన పలువురు రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో, పునుగోటి పవన్ రావు సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీ విధానాలకు ఆకర్షితులై,ఎంపీగా కవిత చేసిన సేవలను గుర్తించిన ప్రజలు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జ్ పవన్ రావు మాట్లాడుతూ ఎంపీ హోదాలో కవిత జగిత్యాల ప్రజలకు ఎన్నో సేవలు అందించారని, జగిత్యాల అభివృద్ధికై నిత్యం పాటు పడ్డారని, జగిత్యాల అభివృద్ధి ప్రదాత కవిత అని పవన్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణం,రాయికల్ మండలాలకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు..

సీఎం నిలదీసేందుకు చలో చలో తహసిల్దార్

-రైతు సంఘాల ప్రతినిధులు పిలుపు



కామారెడ్డి, అక్టోబర్ 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వరంగల్ డిక్లరేషన్లో ఇచ్చిన మాటలను నిలబెట్టుకోలేదని ఈ క్రమంలో సీఎంను నిలదీసేందుకు 'చలో తహశీల్దార్' కార్యక్రమం నిర్వహిస్తున్నామని భారతీయ కిసాన్ సంఘ్ తెలంగాణ నాయకులు తెలిపారు. కామారెడ్డి శివారులో కిసాన్ సంఘ్ ప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మ్యాప్‌లు చూడండి ప్రతినిధులు మాట్లాడుతూ అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం చేయలేదన్నారు. రుణమాఫీ అర్హత కలిగిన రైతులు 65 లక్షల మంది ఉండగా కేవలం 25.36 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. ఇంకా 39.64లక్షల రైతులకు వెంటనే వడ్డీతో సహా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పిన ప్రభుత్వం రోజుకు కేవలం 8 గంటలు మాత్రమే అంతరాయంతో కూడిన విద్యుత్ ఇస్తోందన్నారు. వెంటనే 24గంటల విద్యుత్ ఇవ్వాలని కోరారు. అన్ని పంటలకు ఎంఎస్పీకి రూ.500 చొప్పున జోడించి కొనుగోలు చేస్తామని చెప్పినా ఇప్పుడు ధాన్యంలో కొన్ని రకాలకు మాత్రమే బోనస్ ఇస్తున్నారన్నారు. గ్రామీణ భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి రూ.12వేల చొప్పున వెంటనే చెల్లించాలని కోరారు. పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన ప్రతి రైతుకు రూ.5 లక్షల బీమాను ప్రభుత్వం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పోడు, అసైన్డ్ భూములకు పట్టా భూముల హోదా కల్పించాలన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలకు ఘన నివాళి!

-ఎస్పై టీవీఆర్ సూరి ఆధ్వర్యంలో మంగపేటలో కొవ్వొత్తుల ర్యాలీ



మంగపేట, అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక):

పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగపేటలో ఎస్పై టీవీఆర్ సూరి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మంగపేట పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ తెలంగాణ సెంటర్ మీదుగా వై జంక్షన్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. దేశ భద్రత, ప్రజల సంక్షేమం కోసం పోలీసులు అందిస్తున్న సేవలు మరువలేనివని పేర్కొన్నారు.పోలీస్ అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవలందించడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పై టీవీఆర్ సూరితో పాటు పోలీసు సిబ్బంది, ఇతరులు పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి

-ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి విజయానికి కృషి చేయాలి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక)



రంగారెడ్డి--మహబూబ్‌నగర్--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా నిర్వహించిన సమగ్ర సన్నాహక సమావేశంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొని పట్టభద్రుల ఓటరు నమోదు ప్రాధా న్యతను వివరించారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అర్హులైన పట్టభద్రులను గుర్తించి, ఓటర్ల జాబితాలో వారి పేర్ల నమోదు కోసం కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డిని గెలిపించే దిశగా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుగా ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని ఎలుగంటి మధుసూదన్ రెడ్డి కోరారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, నమోదు కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా విస్తృతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల భాగస్వామ్యం కీలకమని పేర్కొంటూ, ఓటరు నమోదు కార్యక్రమంలో అర్హులైన వారందరూ పాల్గొని ప్రజాస్వామ్య ప్రక్రియను బలోపేతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బిజినెస్

భక్తిశ్రద్ధలతో దుర్గామాతకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పూజలు

-ఇన్మూల్ నార్వ గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక)

దుర్గామాత కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ రెడ్డి ఆకాంక్షించారు. కొత్తూరు మండలం ఇన్మూల్ నార్వ గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని ఆయన సందర్శించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవీ నవరాత్రులు భక్తి, శక్తి, ధర్మానికి ప్రతీకలని పేర్కొన్నారు. దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి దుర్గామాత ఆరాధన నిదర్శనమని తెలిపారు. జగన్మాత అనుగ్రహంతో ప్రజల జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఇన్మూల్ నార్వ గ్రామ ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి కుటుంబంపై దుర్గామాత ఆశీస్సులు ఉండాలని నవీన్ రెడ్డి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అజయ్ నాయక్, నాయకులు ఇంద్రసేన రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, కే. కుమార్, పి. గణేష్, సతీష్ గుప్తా, కేతావత్ నరసింహా, ఎస్. శంకర్, పి. మోహన్ నాయక్, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షాన నిలిచిన ప్రజా నాయకులు పండుగ సాయన్న



కరీంనగర్ జిల్లా అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

నిజాం కాలంలో పెత్తందారుల అన్యాయాలకు దొరల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి ఎంతో మంది పేదలకు అండగా నిలిచిన మహనీయుడు పండుగ సాయన్న అని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు గురువారం నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఐడిఓసి లో పండుగ సాయన్న జయంతి కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ చిత్రా మిశ్రా, డిఆర్ఓ స్వామి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, ఇతర అధికారులు ముదిరాజ్ సంఘం నాయకులు, పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సొంతంగా సైన్యం ఏర్పాటు చేసుకొని దోపిడీ చేస్తున్న దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేశారు అని అన్నారు ఈ సమాజంలోని అణగారిన వర్గాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు.

కంచనపల్లిలో 15 మంది లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

-ఎమ్మెల్యే సూచన మేరకు



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 22.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి చేతుల మీదుగా 15 మంది లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో రేషన్ కార్డులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిఎ —రు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ సేవలు అందు బాటులో ఉండేలా గ్రామపంచాయతీ తరఫున చర్యలు తీసుకుం టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వీరపాక సుధాకర్, ఒడ్డేబోయిన నరేష్, నిమ్మారెడ్డి, మమత, ఒడ్డేబోయిన ధనలక్ష్మి, జీపీఓ వీరస్వామి పాల్గొన్నారు. గ్రామ పెద్దలు మన్నెం నారాయణరెడ్డి, బద్దం గౌరారెడ్డి, రఘుపతిరెడ్డి, నరసింహ, రేషన్ డీలర్ పద్మ, వెంకటేశం, కారోబార్ వెంకటేశం, విజయ్ కుమార్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనకు చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి

-సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ పిలుపు

-అజయ్‌నగర్‌లో చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక)

కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ఈ నెల 25, 26 తేదీల్లో నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ కోరారు. గురువారం మొయినాబాద్ మండలం అజయ్‌నగర్‌లో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ కార్మికులపై ప్రభావం చూపుతున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత,



సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించడంతో పాటు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పీఆర్సీ, డీఏకు సంబంధించిన సమస్యలను పరిష్కరిం చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 25న పారిశ్రామిక రంగ కార్మికులు, సింగరేణి, ఆర్టీసీ, విద్యుత్ ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగుల సమస్యలపై ధర్నా నిర్వహించను న్నట్లు తెలిపారు. 26న స్కీం వర్కర్లు, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది, స్థానిక సంస్థలు, విశ్వవిద్యాలయాలు, వైద్య రంగ ఉద్యోగులు, పెన్షనర్లు, బీడీ, భవన నిర్మాణ, రవాణా, హమాలీ కార్మికుల సమస్యలపై నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మొయినాబాద్ మండలంలోని వివిధ రంగాల కార్మికులు సమాయత్తమై పెద్ద సంఖ్యలో తరలిరావాలని అల్లి దేవేందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మొయినాబాద్ మండల కన్వీనర్ సీహెచ్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షుడు ముంజగల రత్నం, మున్సిపల్ అధ్యక్షులు సుధాకర్, అంజయ్య, ఆశా కార్యకర్తలు భవాని, ప్రమీల, మహేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

గడ్డం పెంచితే కేటీఆర్ సీఎం అయిపోతాడా?

నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గడ్డం పెంచుకుంటే ముఖ్యమంత్రి అవుతారని ఎవరో చెప్పడం వల్లే కేటీఆర్ ఆ పని చేస్తున్నారని, అయితే ఆయన గడ్డం పెరుగుతుందే తప్ప సీఎం మాత్రం కాలేరని ఎద్దేవా చేశారు. 2028 ఎన్నికల్లో తెలంగాణలో కాషాయ సునామీ ఖాయమని, బీజేపీ ఒంటరిగానే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరినొకరు కాపాడుకుంటున్నాయని, ఈ రెండు పార్టీల మధ్య పొత్తు కోసం తెరవెనుక చర్చలు జరుగుతున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. ఈ పొత్తుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కరే అడ్డంకిగా ఉన్నారని, ఆయనపై కాంగ్రెస్ అధిష్ఠానం అసంతృప్తితో ఉందని అన్నారు. బీఆర్ఎస్‌తో కుమ్మక్కై రేవంత్‌ను సీఎం పదవి నుంచి తొలగించేందుకు అధిష్ఠానం ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీ సైలెంట్‌గా ఉందన్న ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. రాజకీయ తుపాను సృష్టించేందుకు తెరవెనుక పనులు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో కాంగ్రెస్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా గడ్డం పెంచారని, ఆయన గడ్డం పెరిగింది కానీ కాంగ్రెస్ పార్టీ ఎదగలేకపోయిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేసే పరిస్థితి లేదని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఎవరితోనూ పొత్తు పెట్టుకోకుండానే విజయం సాధిస్తుందని అర్వింద్ స్పష్టం చేశారు.

డిండికి నీటి తరలింపు ఆపండి

డిండి ప్రాజెక్టుకు పాలమూరు ప్రాంతం నుంచి నీటిని తరలించే ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమావేశమై వారు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ బృందంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీనియర్ నేత జానా రెడ్డితో పాటు పలువురు స్థానిక ఎమ్మెల్యేలు ఉన్నారు. సుమారు గంటన్నర పాటు సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో, డిండి ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలను నేతలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తాము డిండి ప్రాజెక్టుకు నీటి సరఫరా చేయడాన్ని వ్యతిరేకించడం లేదని, అయితే ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరుల నుంచి నీటిని మళ్లిస్తే పాలమూరు ఆయకట్టుకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వారు వివరించారు. కావున, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా డిండి ప్రాజెక్టుకు నీటిని తరలించే అంశాన్ని పరిశీలించాలని వారు ప్రభుత్వానికి సూచించారు. పాలమూరు నేతలు వ్యక్తం చేసిన అభ్యంతరాలను, అభిప్రాయాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సావధానంగా ఆలకించారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించి, అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. తమ ప్రాంత ప్రయోజనాలను కాపాడాలన్న విజ్ఞప్తిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఈ సందర్భంగా నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.

మంత్రి తుమ్మలను కలిసిన అప్పారావుపేట పామాయిల్ కర్మాగార నిర్వాహకుడు

దమ్మపేట, తెలంగాణ పత్రిక అక్టోబర్ 22

రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అప్పారావుపేట పామాయిల్ కర్మాగార నిర్వాహకుడు మంద నాగబాబు గం డుగులపల్లిలోని మంత్రి నివాసంలో మర్యాదపూ ర్వకంగా కలిశారు. దసరా పండుగను పురస్కరిం చుకుని మంత్రి కి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అంది ంచి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కర్మాగా రంలో గెలల గానుగ ప్రక్రియ, రైతుల దిగుబడులు, నిర్వహణపై మంత్రి ఆరా తీశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా పామాయిల్ గెలలను సకాలంలో కొనుగోలు చేసి, గానుగ ప్రక్రియ ను వేగవంతం చేయా లని సూచిం చారు. రైతుల సంక్షేమానికి సహకరిస్తున్న మంత్రికి నాగబాబు కృతజ్ఞతలు తెలిపారు.



ప్రశాంతతకు నిలయం బుద్ధవనం



-పాట్నా హైకోర్టు న్యాయమూర్తి శశి భూషణ్ ప్రసాద్ సింగ్

తెలంగాణ పత్రిక, అక్టోబర్ 22, నాగార్జునసాగర్ టౌన్:

నాగార్జునసాగర్‌లోని అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక కేంద్రం బుద్ధవనం ప్రశాంతతకు నిలయమని, నిత్యం వివిధ కార్యక్రమాలతో బిజీగా ఉండే వారికి మానసిక ప్రశాంతతను అందించే చక్కని ప్రదేశమని పాట్నా హైకోర్టు న్యాయమూర్తి శశి భూషణ్ ప్రసాద్ సింగ్ అన్నారు. శ్రీశైలం నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఆయన గురువారం తన సతీమణితో కలిసి నాగార్జునసాగర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విజయవిహార్ అతిథిగృహానికి చేరుకున్న న్యాయమూర్తి దంపతులకు ప్రోటోకాల్ అధికారి దండా శ్రీనివాస్ రెడ్డి, నిడమనూరు కోర్టు సూపరింటెండెంట్ తిరుమలేశులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్‌తో పాటు బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధవనం సందర్శనలో భాగంగా బుద్ధచరిత వనం, ధ్యానవనం, స్తూపవనాలను తిలకించారు. మహాస్తూపంలోని సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలను తెలియజేసే లఘుచిత్రాన్ని వీక్షించారు. అనంతరం ధ్యాన మందిరంలోని బుద్ధుని విగ్రహం వద్ద బుద్ధ జ్యోతులను వెలిగించి కొద్దిసేపు ధ్యానం చేశారు. ఈ సందర్భంగా బుద్ధవనం అధికారులు శాసన, రవిచంద్రలు న్యాయమూర్తి దంపతులను బుద్ధవనం కండువాలతో సత్కరించి, బ్రోచర్లను అందజేశారు. స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ చారిత్రక విశేషాలతో పాటు బుద్ధవనం ప్రత్యేకతలను వివరించారు. ఈ కార్యక్రమంలో



స్థానిక ఏఎస్ఐ గురునాథం, నిడమనూరు కోర్టు సిబ్బంది ఖాలిక్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

ప్రజా సమస్యల పరిష్కారంలో ఆర్ఆర్ ఫౌండేషన్ ముందంజ

-శ్రీనివాస్ నగర్ కాలనీలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు

మేడ్చల్ అక్టోబర్ 22 (తెలంగాణా పత్రిక

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆర్ఆర్ ఫౌండేషన్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు చేపడుతోందని ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రామన్న గారి రాఘవేంద్ర గౌడ్ పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందించడమే ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మేడ్చల్ 297వ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో స్థానికులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్య పరిష్కారానికి ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రత్యేక చొరవ తీసుకుంది. క్రీస్తు శేషులు వేలూరి ప్రమోద్ మాట ప్రకారం, ఆయన ఆశయాలకు అనుగుణంగా కాలనీలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించింది. కాలనీవాసులకు విద్యుత్ సౌకర్యం మెరుగుపడేలా చర్యలు చేపట్టి, నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయించినట్లు



ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా రామన్న గారి రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. శ్రీనివాస్ నగర్ కాలనీవాసుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చొరవ తీసుకున్నామని, ఇచ్చిన మాట ప్రకారం పనులను పూర్తి చేయించామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే ప్రజలకు ఉపయోగపడే పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, రాబోయే రోజుల్లోనూ మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం, వారి సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. శ్రీనివాస్ నగర్ కాలనీలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు పూర్తికావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించేందుకు చొరవ తీసుకున్న ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత రామన్న గారి రాఘవేంద్ర గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని కాలనీవాసులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్, కటిక వినయ్, నరసింహారెడ్డి, రాహుల్‌తో పాటు శ్రీనివాస్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల సిరిసీమలో పద్మశాలీల ఐక్యతా సమరం..!

-సిరిసిల్లలో కొత్తగా ఆవిర్భవించిన పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మునుపెన్నడు లేని గౌరవం జర్నలిస్టులు ప్రముఖులకు ఘన సన్మానం...

తెలంగాణ పత్రిక ప్రతినిధి వేములవాడ

కలం ద్వారా సమాజానికి సేవ, కథనం ద్వారా ప్రజలకు దిశానిర్దేశం, ఐక్యత ద్వారా సంఘానికి గౌరవం, స్నేహం ద్వారా సమాజానికి బలం అనే మహత్తర ఆశయంతో సిరిసిల్ల రాజన్న జిల్లా కేంద్రంలో పద్మశాలి సమాజ ఐక్యత ఒక నూతన అధ్యాయానికి నాంది పలికింది. నేత కార్మికుల ప్రాభవానికి, చేనేత పవర్ లూమ్ పరిశ్రమకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన సిరిసిల్లలో పద్మశాలీల పాత్ర అత్యంత క్రియాశీలమైనది. రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఎక్కడా లేని విధంగా ఒక్క సిరిసిల్లలోనే దాదాపు 75 శాతానికి పైగా అత్యధిక జనాభా కలిగిన ప్రధాన సామాజిక వర్గంగా పద్మశాలీలు ప్రత్యేక గుర్తింపు పొందారు. అయితే కాలక్రమేణా ఉన్న రాజకీయ వైవిధ్యాలు మరియు విభేదాల కారణంగా ఈ బహుళ సంఖ్యాబలం ఆశించిన స్థాయిలో సంఘటితం కాలేకపోయిందనే భావన పద్మశాలి వర్గాల్లో వ్యక్తమవుతూ వచ్చింది. ఈ క్రమంలోనే ఇప్పటికే ఉన్న పద్మశాలి సంఘం కాకుండా, సిరిసిల్లలోని సమస్త పద్మశాలీలను రాజకీయాలకు అతీతంగా ఒకే తాటిపైకి తీసుకువచ్చే బృహత్తర సంకల్పంతో సరిగ్గా రెండు నెలల క్రితం నూతనంగా ఆవిర్భవించిన పట్టణ పద్మశాలి సంఘం తన శ్రేష్ఠమైన కార్యాచరణతో సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది. రెండు నెలల క్రితం నూతనంగా రూపుదిద్దుకున్న ఈ పట్టణ పద్మశాలి సంఘం, సమాజంలోని ప్రతి పద్మశాలి కుటుంబానికి, ప్రతి బిడ్డకు అండగా నిలబడాలనే ఆలోచనతో ముందుకు సాగుతోంది. రాజకీయ విభేదాలకు తావులేకుండా కేవలం సమాజ సంక్షేమాన్నే అజెండాగా మార్చుకుని ఆవిర్భవించిన స్వల్ప వ్యవధిలోనే పట్టణంలోని పద్మశాలీల హృదయాల్లో బలమైన నమ్మకాన్ని, కొండంత ఆశలను నింపింది. సిరిసిల్లలోని 75 శాతం పద్మశాలి జనాభా శ్రేయస్సే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఈ సంఘం, సమాజ బలగాన్ని సద్వినియోగం చేస్తూ భావితరాలకు భరోసానిచ్చే కార్యక్రమాలను రూపొందిస్తోంది. ఇందులో భాగంగా పద్మశాలి సంఘం కార్యాలయంలో సమాజానికి నిరంతరం సేవలు అందిస్తున్న పద్మశాలి మీడియా మిత్రులను మరియు



ప్రముఖులను అత్యంత వైభవంగా, ఘనంగా చిరు సన్మానం చేయడం జరిగింది. సమాజ చైతన్యంలో, నిరుపేదల ఆవేదనను వెలికితీసే ప్రక్రియలో పాత్రికేయుల పాత్ర అమూల్యమైనదని సంఘ నాయకులు కొనియాడారు. జర్నలిజం రంగంలో తమదైన ముద్ర వేస్తూ, రాత్రింబవళ్లు సమాజ గొంతుకగా నిలుస్తున్న పద్మశాలి పాత్రికేయ మిత్రులు మరియు ప్రముఖులను గౌరవించుకోవడాన్ని నూతన పట్టణ పద్మశాలి సంఘం ఒక బాధ్యతగా భావించింది. పద్మశాలి మీడియా మిత్రుల అక్షరం సమాజానికి బలమైన ఆయుధమని, వారి వృత్తిధర్మం నిస్వార్థ ప్రజాసేవకు నిలువెత్తు రూపమని, పాత్రికేయుల ఐక్యత భావితరాలకు నిత్య స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. సమాజం కోసం, నేత కార్మికుల సంక్షేమం కోసం, పద్మశాలీల హక్కుల కోసం కలం పట్టి నిరంతరం శ్రమిస్తున్న పాత్రికేయుల ప్రయాణానికి శిరస్సు వంచి అభివందనాలు తెలిపారు. వారి సేవా స్ఫూర్తిని గుర్తిస్తూ, వ్యక్తిత్వాన్ని అత్యున్నతంగా గౌరవిస్తూ, వారి కృషికి తగిన సత్కారాన్ని అందించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు స్పష్టం చేశారు. సిరిసిల్ల పట్టణంలో పద్మశాలీల ఐక్యతే మన బలం అని, మీడియా మిత్రుల గౌరవం కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని, పద్మశాలి సమాజ సర్వాంగీణ అభ్యున్నతే మనందరి ప్రాథమిక లక్ష్యమని సభ పిలుపునిచ్చింది. రాజకీయ భావజాలాలు వేరైనా, పద్మశాలి అనే కుటుంబ బంధం కింద అందరూ ఒక్కటవ్వాలనే బలమైన సందేశాన్ని ఈ ఆత్మీయ సన్మాన వేదిక అందించింది. పద్మశాలి పాత్రికేయులు తమ కలం బలాన్ని సమాజ ఏకీకరణకు, సంక్షేమానికి మరింతగా ఉపయోగించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ ఘన సన్మానోత్సవంలో నూతన పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుంటుక పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి మాదాస్ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి జిందం రవీందర్, కోశాధికారి దాసరి వెంకటేష్ ముఖ్య భూమిక పోషించారు. అలాగే కార్యవర్గ సభ్యులు గాజుల సదానందం, కుందేన సాయి శరత్, తాటిపాముల సత్యనారాయణ, దూడం సురేష్, మహేశుని అనిల్, గజ్జెల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని మహోజ్వలంగా దిగ్విజయం చేశారు. సన్మానం పొందిన పద్మశాలి మీడియా మిత్రులు, ప్రముఖులు పట్టణ పద్మశాలి సంఘం నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, రెండు నెలల క్రితం విత్తనంలా నాటిన ఈ నూతన సంఘం నేడు సిరిసిల్ల పద్మశాలీలందరికీ మహా వృక్షంలా అండగా నిలుస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

కళాకారుల ఆత్మబంధువు కేటీఆర్.. సిరిసిల్లలో అట్టహాసంగా 'జానపద జాతర

-తెలంగాణ ఉద్యమ కళాకారులకు ఎల్లప్పుడూ అండగా మాజీ మంత్రి కేటీఆర్.. ఘనంగా ఆహ్వానించిన జానపద సంఘం

తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం:

తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని, మట్టి వాసనలను నలుదిశలా చాటే జానపద కళారూపాలకు పట్టం కట్టేందుకు సిరిసిల్ల గడ్డ సిద్ధమవుతోంది. సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో త్వరలో అత్యంత వైభవంగా నిర్వహించనున్న 'జానపద జాతర' కార్యక్రమం రాజకీయ, సాంస్కృతిక వర్గాల్లో విశేష ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ మహా వేడుకను విజయవంతం చేయడానికి అడుగులు పడుతుండగా.. కళాకారుల పట్ల ఎప్పుడూ మమకారం ప్రదర్శించే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ముద్దుబిడ్డ, ఎమ్మెల్యే కేటీఆర్‌ను నిర్వాహకులు గురువారం ఘనంగా ఆహ్వానించారు. తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ రాష్ట్ర అధ్యక్షుడు పత్తిపాటి



రమణకర్, ప్రధాన కార్యదర్శి ఎండీ సత్తర్‌తో పాటు పలువురు కార్యవర్గ సభ్యులు కేటీఆర్‌ను స్వయంగా కలిసి ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి సాదర స్వాగతం పలికి, జానపద జాతర నిర్వహణపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో జానపద కళాకారులు, గాయకులు పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమ కెరటాలకు కళారూపాలతో ఊపిరిలూదింది మన కళాకారులేనని కొనియాడారు. తెలంగాణ నేల ఎప్పుడూ కళలకు, కళాకారులకు పుట్టినిల్లు లాంటిదని, సిరిసిల్లలో ఇంతటి బృహత్తరమైన జానపద జాతరను నిర్వహించడం ఎంతో అభినందనీయమని ప్రశంసించారు. జానపద సంస్కృతిని కాపాడుకుంటూ భావితరాలకు అందించే ఈ మహోత్సవం ఘన విజయం సాధించాలని ఆకాంక్షించిన కేటీఆర్.. తన వంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని భరోసానిచ్చారు. కళాకారుల సంక్షేమం కోసం, వారి ప్రతిభకు గుర్తింపు తెచ్చేందుకు కేటీఆర్ అందిస్తున్న ఈ అండదండలు జానపద రంగంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ప్రముఖులు జడల రమేష్, గజ్వేల్ వేణు, వస్పారి కిరణ్, మద్దెల సందీప్ తదితరులు పాల్గొని కేటీఆర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

కేటీఆర్‌కు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవ ఆహ్వానం



తెలంగాణ పత్రిక ప్రతినిధి:

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రముఖ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించనున్న స్వామివారి రథోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని ఆలయ ఈవో మారుతీరావు, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. సోమవారం జరగబోయే రథోత్సవానికి సంబంధించి ప్రత్యేక ఆహ్వాన పత్రికను కేటీఆర్‌కు ఆలయ అధికారులు, నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి

-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



అక్టోబర్ 22 యాదాద్రి భువనగిరి:

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం సోలిపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్ర భవనాలను గురువారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రం భవనాని పరిశీలించి విద్యార్థులు, చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకొని భవనానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ తదితర మౌలిక వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ప్రస్తుతం ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు, గ్రామంలో మొత్తం ఎంతమంది పాఠశాల వయస్సు పిల్లలు ఉన్నారు, వారిలో ఎంతమంది ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్నారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించి, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు సైతం ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం రామునితండా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. చిన్నారులకు వంట తయారీ, ఆహార పంపిణీకి అనుకూలంగా ఉండేలా కిచెన్ షెడ్ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులు, చిన్నారులకు సురక్షితమైన వాతావరణం, నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

మల్యాల లో

బొమ్మలరామారం మండలం మల్యాల గ్రామంలోని కేజీబీవీ పాఠశాల, జూనియర్ కళాశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, కేజీబీవీ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను ఈ విద్యా సంవత్సరం నుంచి జేఈఈ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.శిక్షణ తరగతుల నిర్వహణకు అవసరమైన తరగతి గదులు, విద్యార్థుల వసతి, ఇతర మౌలిక సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించడంతో పాటు, వారు పోటీ పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధమయ్యేందుకు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించాల్సిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అవసరమైన వసతి, బోధన సదుపాయాలు కల్పించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి బిక్షపతి, ఎంపిడిఓ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.